RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 255 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com
శనివారం
21, జనవరి 2023
Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## తెలంగాణలో అమెజాన్ వెబ్ సర్వీసెస్
## 36,300 కోట్ల పెట్టుబడులు

- స్వాగతించిన మంత్రికెటిఆర్

హైదరాబాద్,జనవరి20(ప్రజామంటలు): ప్రముఖ ఇంటర్నేషనల్ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్‌కు చెందిన అమెజాన్ వెబ్ సర్వీసెస్ సెంటర్ రాష్ట్రంలో పెట్టుబడులు పెంచుతున్నట్లు ప్రకటించింది. 2030 నాటికి రూ. 36,300 కోట్ల పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని హైదరాబాద్

మిగతా... 2లో



### అగ్నిప్రమాద భవనం కూల్చివేతకు..
# రంగం సిద్ధం

- అధికారుల నివేదిక రాగానే నేడే కూల్చివేతలు
- తప్పిపోయిన ముగ్గురూ సజీవదహనం అయినట్లు గుర్తింపు
- పరిస్థితిని సమీక్షించిన కలెక్టర్ అమేయకుమార్

హైదరాబాద్,జనవరి20(ప్రజామంటలు): సికింద్రాబాద్ నల్లగుట్ట బస్తీలోని డెక్కన్ స్టోర్ భవనం కూల్చివేతకు రంగం సిద్ధం అయ్యింది. అధికారుల నివేదిక అందగానే శనివారమే కూల్చివేతలు చేపట్టే అవకాశం ఉంది. ఐదంతస్తుల భవనంలోని డెక్కన్ స్పోర్ట్స్ మాల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంపై జీహెచ్‌ఎంసీ అధికారులకు నివేదిక అందనుంది. శుక్రవారం ఉదయం బిల్డింగ్ స్ట్రక్చర్ స్టెబిలిటీని వరంగల్ ఎన్‌ఐటీ డైరెక్టర్ రమణరావు, జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారి ప్రదీప్ పరిశీలించారు. గంటల తరబడి భవనం మంటల్లో చిక్కుకోవడంతో స్లాబులు పాడైనట్లు గుర్తించారు. కొన్ని స్లాబులు క్రాస్ అయినట్లు కూడా గమనించారు. కింద పిల్లర్లు బాగా డ్యామేజీ కావడంతో రిపేర్ చేసేందుకు అవకాశం తక్కువని జీహెచ్‌ఎంసీ

మిగతా... 2లో



## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణం కాదు

- విద్యుత్ అధికారి శ్రీధర్ స్పష్టీకరణ
- అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టిన అధికారులు

హైదరాబాద్,జనవరి20(ప్రజామంటలు): సికింద్రాబాద్ అగ్నిప్రమాదం ఘటన మరో మలుపు తిరిగింది. డెక్కన్ స్పోర్ట్స్ స్టోర్‌లో మంటలు చెలరేగడానికి కారణం షార్ట్ సర్క్యూట్ కారణం కాదని విద్యుత్ శాఖ అధికారి శ్రీధర్ తెలిపారు. షార్ట్ సర్క్యూట్‌తోనే మంటలు చెలరేగినట్లు తొలుత వార్తలు వచ్చాయి. అయితే, వాటిని విద్యుత్ అధికారులు తోసిపుచ్చారు. మంటలు వ్యాపిస్తున్న సమయంలో మీటర్లలో కరెంటు సరఫరా ఉందని విద్యుత్ శాఖ అధికారి శ్రీధర్ వెల్లడించారు. ఒక వేళ షార్ట్ సర్క్యూట్ జరిగే ఉంటే సబ్‌స్టేషన్‌లో ట్రిప్ అయ్యేదని, కానీ ప్రమాదం

మిగతా... 2లో

### అక్రమ భవనాల కట్టడాలపై
## ఉన్నత స్థాయి కమిటీ

- 25న కమిటీ సమావేశం ఏర్పాటు చేశాం: తలసాని

హైదరాబాద్,జనవరి20(ప్రజామంటలు): నగరంలో అక్రమ భవనాల కట్టడాల విషయంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశామని, ఈనెల 25న కమిటీ సమావేశం జరుగుతుందని మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని నల్లగుట్ట ప్రాంతంలో

మిగతా... 2లో




### రైతుల ఆందోళనలతో దిగివచ్చిన ప్రభుత్వం
# మాస్టర్ ప్లాన్లు వెనక్కి

- రద్దు చేస్తూ జగిత్యాల, కామారెడ్డిల తీర్మానం
- తీర్మానాలను ప్రభుత్వానికి పంపుతామన్న ఛైర్మన్లు
- రైతు ఉద్యమాల వెనక కాంగ్రెస్, బిజెపి కుట్రలు
- అధికార బిఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ విమర్శలు




జగిత్యాల/కామారెడ్డి, జనవరి20 (ప్రజా మంటలు): ప్రజలు, రైతుల ఆందోళన లకు ప్రభుత్వం దిగివచ్చింది. జగిత్యాల, కామారెడ్డిల మాస్టర్ ప్లాన్‌లను వెనక్కి తీసుకోవడంతో రైతులు ఆందోళనలను విరమించారు. గత కొన్ని నెలలుగా అట్టుడికిన ఈ రెండు జిల్లాల్లో మాస్టర్ ప్లాన్ బుట్టదాఖలు అయ్యింది. ఈ రెండు మున్సిపాలిటీల్లో యాదృచ్ఛికంగా శుక్రవారం భేటీ అయి తీర్మానాలను రద్దు చేశాయి.తీర్మానాలను ప్రభుత్వానికి పంపారు. ఇక వివరాల్లోకి వెలితే.. జగిత్యాలలో రైతుల ఆందోళనలతో దిగివచ్చిన ప్రభుత్వం ఇక్కడా మాస్టర్ ప్లాన్‌పై వెనక్కి తగ్గింది. మాస్టర్ ప్లాన్ ముసాయిదా రద్దు చేయాలని జగిత్యాల మున్సిపాలిటీ తీర్మానం చేసింది. మున్సిపల్ ఛైర్మన్ శ్రావణి ఆధ్వర్యంలో జరిగిన పాలకవర్గం.. రద్దు తీర్మానాన్ని ఆమోదించింది. తీర్మానం కాపీని ప్రభుత్వానికి అందిస్తామని తెలిపింది. ఈ సందర్భంగా మాట్లాడిన మున్సిపల్ ఛైర్మన్ శ్రావణి.. తాము ప్రజల వైపే ఉంటామని .. రైతులు ప్రతిపక్షాల వలలో పడొద్దని చెప్పారు. రైతులకు ఆమోదయోగ్యం కానిది ఏదైనా తమకు ఆమోద యోగ్యం కాదన్నారు.మాస్టర్ ప్లాన్ ను అడ్డం పెట్టుకుని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేస్తున్నారని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆరోపించారు. 1996లో కాంగ్రెస్ హయాంలో తయారు చేసిన మాస్టర్ ప్లాన్ తప్పుల తడకగా ఉందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత

మిగతా... 2లో



## పూర్తి కావస్తున్న సెంట్రల్ విస్టా పనులు

- కొత్త పార్లమెంట్ భవనాల ఫోటోలు విడుదల

న్యూఢిల్లీ,జనవరి20(ప్రజామంటలు): దేశ రాజధాని ఢిల్లీలో నిర్మిస్తున్న కొత్త పార్లమెంట్ భవనాన్ని ఈ నెల 26న

మిగతా... 2లో



### రోజ్‌గార్ మేళాలలో
## 71వేల మందికి లేఖలు

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రదాని మోడీ పంపిణీ

న్యూఢిల్లీ,జనవరి20(ప్రజామంటలు): రోజ్ గార్ మేళాలో భాగంగా కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 71,000 మంది అభ్యర్థులకు అప్పాయింట్‌మెంట్ లెటర్లను ప్రధాని నరేంద్రమోదీ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంపిణీ చేశారు.

కేంద్రప్రభుత్వ శాఖల్లో జూనియర్ ఇంజనీర్లు, లోకో పైలట్లు, టెక్నీషియన్లు, ఇన్‌స్పెక్టర్లు, సబ్-ఇన్‌స్పెక్టర్లు,కానిస్టేబుళ్లుగా చేరే అభ్యర్థుల రిక్రూట్‌మెంట్లకు నియామక పత్రాలను పంపిణీ చేయడం ద్వారా ప్రధాని మోదీ రోజ్‌గార్

మిగతా... 2లో



### రాజకీయాలను పక్కన పెట్టి
## భద్రతలపై దృష్టి సారించాలి

- మహిళాకమిషన్ చీఫ్‌కే దిక్కులేదు: కేజ్రీవాల్

న్యూఢిల్లీ,జనవరి20(ప్రజామంటలు): ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా రాజకీయాలను పక్కనపెట్టి దేశ రాజధానిలో శాంతి భద్రతల పరి స్థితిపై దృష్టి సారించాలని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సూచించారు. ఢిల్లీ మహిళా కమిషన్ చీఫ్ స్వాతి మలివాల్‌ను ఓ వ్యక్తి వేధింపులకు గురిచేసి కారుతో ఈడ్చుకెళ్లిన ఘటన కలకలం రేపిన నేపథ్యంలో ఎల్‌జీపై కేజ్రీవాల్ విరుచుకుపడ్డారు. ఢిల్లీలో శాంతి భద్రతల పరిస్థితి ఎలా ఉందని ప్రశ్నించిన కేజ్రీవాల్ గూండాల నైతిక స్థైర్యం పెరిగి చివరికి మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌కే భద్రత లేని పరిస్థితి దాపురించిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్‌జీ సాబ్ కొద్దిరోజులు

మిగతా... 2లో

### ఎపికి కేటాయించిన
## 15మంది ఇక్కడే..

- సోమేశ్ తరహాలోనే వారిని వెనక్కి పంపాల్సిందే
- వీరిపై ప్రధాని మోడీకి,డివోపిటికి లేఖ రాశా: రఘునందన్ రావు



హైదరాబాద్,జనవరి20 (ప్రజామంటలు): ఏపీకి కేటాయించిన 15 మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అక్కడికి వెళ్లకుండా ఇక్కడే ఉన్నారని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. వీరిపై ప్రధాని మోడీకి ఫిర్యాదు చేశానని రఘునందన్ రావు అన్నారు. ఈ విషయంపై ప్రధానమంత్రి కార్యాలయానికి, డీఓపీటీకి కూడా లేఖ రాశామని చెప్పారు. ఏపీకి కేటాయించిన 15 మంది ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు తెలంగాణలో పనిచేస్తు న్నారని ఆరోపించారు. ఏ రాష్ట్రానికి కేటాయించిన

మిగతా... 2లో


### కరీంనగర్ విత్తన క్షేత్రం, గోదాముల నిర్మాణం,
## శిక్షణ కేంద్రం కోసం కృషి చేస్తాను

- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ హామీ

హైదారాబాద్ జనవరి 20 (ప్రజా మంటలు): కరీంనగర్ శివారులోని కొత్తపల్లి మున్సిపల్ పరిధిలో రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థకు చెందిన విలువైన ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వ మెడికల్ కాలేజీ కోసం ప్రతిపాదించినందున.. అందుకు ప్రత్యామ్నాయంగా జిల్లాలో మరో చోట 50 ఎకరాల భూమిని కేటాయిస్తే అక్కడ సీడ్ ఫామ్ హౌస్‌ను, గోదాములను, శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు

మిగతా... 2లో






### బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌పై
# చర్యలు తీసుకోవాలి

- ప్రధాని మోడీ, హోం మంత్రి ? అమిత్ షాలకు వినతి
- వ్యవహారాన్ని లేఖ ద్వారా ఐఓఏ ప్రెసిడెంట్ పిటి ఉషకు చేరవేత

న్యూఢిల్లీ,జనవరి20(ప్రజామంటలు): భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌పై మహిళా రెజ్లర్లు లైంగిక ఆరోపణలు చేసిన విషయంలో మంటలు చల్లారడం లేదు. స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగట్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా కుస్తీ వీరులు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీ నిరసన ప్రదర్శన చేపడుతున్నారు. ఈ నిరసనల్లో తాజాగా స్టార్ రెజ్లర్ భజరంగ్ పునియా పాల్గొని మాట్లాడారు. తమ సమస్యలను పరిష్కరించాలని ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను కోరారు. అథ్లెట్లు ప్రాక్టీస్ పక్కనపెట్టి ఇక్కడ నిరసనల్లో కూర్చోవలసి రావడం చాలా బాధాకరం. మా ఈ ఉద్యమం భారత రెజ్లింగ్ సమాఖ్యకు వ్యతిరేకంగా మాత్రమే. మా సమస్యలను పరిష్కరించి డిమాండ్లను నెరవేర్చాలని ప్రధాని

మిగతా... 2లో



### కొనసాగుతున్న రెజ్లర్ల ఆందోళన

- అనురాగ్ ఠాకూర్‌తో చర్చలు విఫలం
- చర్యలు తీసుకునే వరకు వెనక్కి తగ్గమని వెల్లడి

న్యూఢిల్లీ,జనవరి20(ప్రజామంటలు): భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను ఆ పదవి నుంచి తొలగించాలంటూ ఆందోళన చేస్తున్న రెజ్లర్లు కేంద్ర క్రీడల మంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్‌తో మరోసారి సమావేశమయ్యారు. వాస్తవానికి గురువారం రాత్రి నుంచి తెల్లవారేవరకూ రెజ్లర్లు అనురాగ్ ఠాకూర్‌తో చర్చలు జరిపారు. తమకు న్యాయం కావాలని, భారత రెజ్లింగ్ సమా ఖ్యను రద్దు చేసే వరకూ తమ ఆందోళన విరమించబోమని వారు స్పష్టం చేశారు. భారత రెజ్లింగ్ సమాఖ్య ఉపాధ్యక్షుడు తమను లైంగికంగా వేధించాడని స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగట్ సంచలన

మిగతా... 2లో



### ఆగస్టు నాటికి
## 10 లక్షల మందికి ఉద్యోగాలు

- ఆజాదీకా అమృత్ మహోత్సవ్ సంకల్పమన్న కిషన్ రెడ్డి

హైదరాబాద్,జనవరి20(ప్రజామంటలు): ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 15 లోపు 10 లక్షల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించనుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. సికింద్రాబాద్‌లో జరిగిన రోజ్‌గార్ మేళాలో భాగంగా దేశ వ్యాప్తంగా 71 వేల మందికి ప్రధాని మోడీ నియామక పత్రాలు అందజేశారు. వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో కొత్తగా చేరిన వారు తమ అపా యింట్‌మెంట్ లెటర్‌లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అందుకున్నారు.

మిగతా... 2లో

## తెలంగాణలో అమెజాన్ వెబ్ సర్వీసెస్
# 36,300 కోట్ల పెట్టుబడులు

**మొదటి పేజీ తరువాయి..**

ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏడబ్ల్యూఎస్ ఎంపవర్ ఇండియా ఈవెంట్‌లో అమెజాన్ ప్రకటించింది. ప్రకటనను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్వాగతించారు. ఏడబ్ల్యూఎస్ ప్రకటన సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. తెలంగాణ పౌరులకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఇ-గవర్నెన్స్, హెల్త్‌కేర్, పురపాలక కార్యకలాపాలను మెరుగుపరిచేందుకు ఈ డేటా సెంటర్లను ఉపయోగిస్తామన్నారు. ఈ డేటా సెంటర్‌తో దేశంలోనే ప్రగతిశీల డేటా సెంటర్ హబ్‌గా తెలంగాణ స్థానాన్ని బలోపేతం చేస్తుందని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని చందన్‌వెల్లి, ఎఫ్ఏబీ సిటీ, ఫార్మా సిటీల్లోని డేటా సెంటర్లలో దశల వారీగా పెట్టుబడులు పెట్టనుంది.

# మాస్టర్ ప్లాన్లు వెనక్కి

**మొదటి పేజీ తరువాయి..**


జీవన్ రెడ్డి హయాంలో జగిత్యాల టౌన్ అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. మాస్టర్ ప్లాన్ పై చర్చించడానికి జీవన్ రెడ్డి ఇంటికి వెళ్ళడానికి సిద్ధమన్నారు. మాస్టర్ ప్లాన్ ముసాయిదా మాత్రమేనని..ఈ విషయం జీవన్ రెడ్డికి ఎందుకు అర్థం కాలేదో చెప్పాలన్నారు. ఇకనైనా జీవన్ రెడ్డి రైతులను రెచ్చగొట్టడం ఆపాలని హితవు పలికారు. రైతుల ఆందోళన వెనుక బీజేపీ, కాంగ్రెస్ నేతలున్నారని ఎమ్మెల్యే సంజయ్ ఆరోపించారు. రైతులకు అన్యాయం చేస్తోంది ఆ రెండు పార్టీలేనన్నారు. రైతుల ముసుగులో రాజకీయం చేస్తున్నారని సంజయ్ విమర్శించారు. మాస్టర్ ప్లాన్‌ను రద్దు చేయాలని తీర్మానం చేస్తున్నామన్నారు. ఇకనైనా రైతులు ఆందోళనలు ఆపాలని ఎమ్మెల్యే సంజయ్ కోరారు.

అలాగే కామారెడ్డి మున్సిపల్ కౌన్సిల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఛైర్మన్ జాహ్నవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాస్టర్ ప్లాన్ ముసాయిదా రద్దు చేయాలని తీర్మానం చేసింది. సమావేశానికి హాజరైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్లు ఏకగ్రీవంగా దాన్ని ఆమోదించారు. ముసాయిదా తయారు చేసిన డిజైన్ డెవలప్ మెంట్ ఫోరం, డీటీసీపీ అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. తీర్మానం కాపీతో పాటు కొత్త మాస్టర్ ప్లాన్‌ను ప్రభుత్వానికి పంపారు. మాస్టర్ ప్లాన్‌లో తప్పులు ఉన్నందునే రైతులు ఆందోళన చేస్తున్నారని కామారెడ్డి మున్సిపల్ ఛైర్మన్ జాహ్నవి అన్నారు. దాన్ని గతంలోనే తాము తిరస్కరించామని చెప్పారు. ఈ విషయంలో కొన్ని ప్రతిపక్షాలు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆరోపించారు. విలీన గ్రామాలను ఇండస్ట్రియల్ జోన్ లో చేర్చేందుకు ఏ మాత్రం అంగీకరించమని జాహ్నవి స్పష్టం చేశారు. రైతుల వెంటే తాము ఉంటామని, వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. 60 రోజుల్లో స్వీకరించిన అభ్యంతరాలన్నింటినీ ప్రభుత్వానికి పంపించామని, ఎట్టి పరిస్థితుల్లోను గ్రామాలను ఇండస్ట్రియల్ జోన్‌లో చేర్చమని జాహ్నవి స్పష్టం చేశారు.

# పూర్తి కావస్తున్న సెంట్రల్ విస్టా పనులు

**మొదటి పేజీ తరువాయి..**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రారంభించనున్నట్లు భావిస్తున్నారు. వేలకోట్లు కర్చు చేసి అద్భుతంగా నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఆ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. కొత్త పార్లమెంట్‌కు చెందిన లేఅవుట్, ఫోటోలను ప్రభుత్వం విడుదల చేసింది. నూతనంగా నిర్మించిన



పార్లమెంట్ సముదాయ భవనాన్ని పార్లమెంట్ సెషన్ రెండవ భాగంలో ఓపెన్ చేసే అవకాశాలు ఉన్నాయి. అయితే పనులు పూర్తి కాకపోవడంతో మార్చిలో ఈ బిల్డింగ్‌లను ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. సెంట్రల్ విస్టా రీడెవలప్మెంట్ ప్రణాళికలో భాగంగా కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మిస్తున్నారు. టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ఈ పనులు చేపడుతోంది. అత్యంత విశాలమైన హాల్స్, లైబ్రరీతో పాటు పార్కింగ్‌కు కావాల్సినంత స్థలాన్ని కల్పిస్తున్నారు. హాల్స్, ఆఫీసు రూములన్నీ ఆధునిక టెక్నాలజీకి తగ్గట్టు నిర్మించారు. కొత్త పార్లమెంట్ భవనంలో 888 సీట్లు కెపాసిటీతో లోక్‌సభ హాల్‌ను నిర్మించారు. ఇక రాజ్యసభ హాల్‌ను లోటస్ థీమ్ తరహాలో నిర్మించారు. రాజ్యసభలో 384 మంది సభ్యులు కూర్చునే రీతిలో దీన్ని కట్టారు. ప్రస్తుతం ఉన్న పార్లమెంట్ భవనాల సమీపంలోనే కొత్త పార్లమెంట్ బిల్డింగ్‌ను నిర్మించారు. కొత్త బిల్డింగ్ 65వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంటుంది. అన్ని హంగులతో కాన్స్టిట్యూషన్ హాల్‌ను తీర్చిదిద్దారు. లేటెస్ట్ కమ్యూనికేషన్స్ టెక్నాలజీతో అన్ని ఆఫీసుల్ని నిర్మించారు. కమిటీ రూముల్లో అత్యాధునిక ఆడియో విజువల్ సిస్టమ్స్ ఉంటాయి.

# రోజ్‌గార్ మేళాలలో 71వేల మందికి లేఖలు

**మొదటి పేజీ తరువాయి..**

మేళాను ప్రారంభించారు. రోజ్‌గార్ మేళాతో ఉపాధి కల్పన, యువతకు సాధికారత లభిస్తుందని ప్రధాని కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

ఉపాధి మేళా ద్వారా యువత సాధికారత సాధిస్తూనే, దేశాభివృద్ధిలో వారి భాగస్వామ్యానికి భరోసా కల్పిస్తోంది. స్టెనోగ్రాఫర్, జూనియర్ అకౌంటెంట్, ఇన్‌కమ్ ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్, టీచర్, నర్సు, డాక్టర్, సోషల్ సెక్యూరిటీ ఆఫీసర్, పర్సనల్ అసిస్టెంట్, మల్టీ టాస్క్ స్టాఫ్ లకు నియామక పత్రాలను ప్రధాని అందజేశారు.ప్రధాని మోదీ గత ఏడాది నవంబర్ 22వతేదీన 71,000మందికి అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేశారు. గత ఏడాది అక్టోబర్‌లో 75,000మందికి పైగా ఉద్యోగులను నియమించారు.

# రాజకీయాలను పక్కన పెట్టి భద్రతలపై దృష్టి సారించాలి

**మొదటి పేజీ తరువాయి..**

రాజకీయాలను పక్కనపెట్టి నగరంలో శాంతి భద్రతలపై దృష్టి సారించాలని కేజీవ్రాల్ ట్వీట్ చేశారు. శాంతి భద్రతల పర్యవేక్షణలో తాము ఆయనకు పూర్తిగా సహకరిస్తామని స్పష్టం చేశారు. డీసీడబ్ల్యూ చీఫ్ స్వాతి మలివాల్‌ను గురువారం తెల్లవారుజామున తప్పతాగిన కారు డ్రైవర్ వేధిస్తూ ఆమె చేయి కారు విండోలో చిక్కుకుపోవడంతో 15 మీటర్ల దూరం ఈడ్చుకువెళ్లిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనలో డ్రైవర్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేసి 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. అతడి కారును కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## అగ్నిప్రమాద భవనం కూల్చివేతకు..
# రంగం సిద్ధం

**మొదటి పేజీ తరువాయి..**

అధికారులు చెబుతున్నారు. మరోవైపు అగ్నిప్రమాదం జరిగిన బిల్డింగ్‌ను కూల్చేయాలని నిర్ణయించారు. అన్ని అనుకున్నట్లు జరిగితే శనివారం జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేయనున్నారు. మాదాపూర్ ప్రాంతంలో గతంలో అక్రమ నిర్మాణాలను కూల్చిన ఏజెన్సీకే బాధ్యతలు అప్పగించే ఆలోచనలో అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు మాలిక్ ట్రేడింగ్ అండ్ డీమాలిషన్ సంస్థ ప్రతినిధులు ఇప్పటికే ఘటనా స్థలాన్ని పరిశీలించారు. వారికే కూల్చివేత పనులు అప్పగించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. మంటలను ఆర్పేందుకు జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని ఫైర్ టెండర్లను అధికారులు ఉపయోగించారు. మంటలు అదుపులోకి రావడానికి 150 మంది ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. గల్లంతైన ముగ్గురు యువకులు అగ్ని ప్రమాదంలో సజీవ దహనమైనట్లు తెలుస్తోంది. వారంతా మంటల్లో కాలిపోయి ప్రాణాలు విడిచినట్లు సమాచారం.

డ్రోన్ కెమెరాల్లో రికార్డైన విజువల్స్ ఆధారంగా బిల్డింగ్ వెనుక భాగంలో వారి డెడ్ బాడీలను అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. ఘటనాస్థలానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ పరిస్థితి సమీక్షించారు. బిల్డింగ్ లోపల ఇంకా మంటలు అదుపులోకి రాలేదని ఫైరింజన్ల సాయంతో ఆర్పే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. లోపలి నుంచి పొగ, వేడి వస్తుండటంతో ఎవరూ లోపలికి వెళ్లలేకపోతున్నారని కలెక్టర్ చెప్పారు. మరోవైపు.. బిల్డింగ్ లోపల డెడ్ బాడీస్ ఉన్నాయో లేదో ఇప్పుడే చెప్పలేమని అన్నారు. వేడి పూర్తిగా తగ్గాక బిల్డింగ్ ను కూల్చడంపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. అప్పటి వరకు పరిసర ప్రాంతాల వారిని అనుమతించబోమని స్పష్టం చేశారు. పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చాక నష్టపరిహారం గురించి ఆలోచిస్తామని జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే అగ్ని ప్రమాదానికి షార్ట్‌సర్క్యూట్ కారణంకాదని విద్యుత్ శాఖ అధికారులు నిర్ధారించారు.

# నెలాఖరులో బ్యాంకులకు ఐదురోజుల సెలవులు

**ముంబై,జనవరి20(ప్రజామంటలు):** నెలాఖరులో ఐదు రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి. బ్యాంక్ యూనియన్ల సమ్మె, వరుస సెలవుల కారణంగా బ్యాంకింగ్ సేవలు స్తంభించనున్నాయి. జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా బ్యాంకులకు సెలవు. 28న నాల్గో శనివారం, 29న ఆదివారం కావడంతో బ్యాంకులు పనిచేయవు. ఇక వారంలో ఐదు రోజుల పని, పెన్షన్ అప్డేషన్, నేషనల్ పెన్షన్ స్కీం రద్దు, జీతాల పెంపు, ఖాళీల భర్తీ డిమాండ్లతో యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఈ నెల 30,31 తేదీల్లో దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి. బంద్ తో కలిపి రోజుల పాటు 12 పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు మూతపడనున్నాయి. కేవలం 27వ తేదీన మాత్రమే బ్యాంకులు పని చేస్తాయి. హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్, ఎస్ బ్యాంక్ తదితర ప్రైవేట్ సెక్టార్ బ్యాంకులు మాత్రం 26, 28, 29 తేదీల్లో తెరుచుకోవు.




# అక్రమ భవనాల కట్టడాలపై ఉన్నత స్థాయి కమిటీ

**మొదటి పేజీ తరువాయి..**

అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వ విభాగాలన్నీ యుద్ధ ప్రాతిపదికన స్పందించాయని తెలిపారు. శుక్రవారం ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్ తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రమాదం జరిగిన భవనంలో కెమి కల్స్ ఉండటం వల్ల మంటలు తొందరగా అదుపులోకి రాలేదని అన్నారు.' మంటలు పక్కన ఉన్న బస్తీకి వ్యాపించకుండా తగిన చర్యలు తీసుకున్నామని వివరించారు. నిన్న అగ్ని ప్రమాదానికి గురైన కట్టడం లాంటివి 25 వేల వరకు హైదరాబాద్ నగరం లో ఉండవచ్చు . అక్రమ కట్టడాలను రాత్రికి రాత్రే తొలగించడం సాధ్యం కాద' ని ఆయన అన్నారు. అక్రమ కట్టడాల విషయంలో ఏం చేయాలి అన్నదానిపై ఉన్నత స్థాయి కమిటీ వేస్తున్నామని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన కట్టడం నాణ్యత పై ఎన్ఐటీ ఆధ్వర్యంలోని కమిటీ తన నివేదికను త్వరలోనే సమర్పిస్తుందన్నారు. ఆ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమ కట్టడాల విషయం లో ఏం చేయాలన్న దానిపై అఖిల పక్ష సమావేశం కూడా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రమాద ఘటన పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గాలి మాటలు మాట్లాడుతున్నారని, డబ్బుల కోసం అక్రమ కట్టడాలు క్రమబద్ధీకరిస్తున్నారని బాధ్యతా రహితంగా మాట్లాడడం శోచనీయమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఒక్క భవనాన్ని కూడా రెగ్యులరైజ్ చేయలేదని అన్నారు. భవనాల క్రమబద్ధీకరణ పథకం పై కోర్టు స్టే ఉన్నదని కిషన్ రెడ్డి కి తెలియదా అని నిలదీశారు. హైద్రాబాద్ కు కిషన్ రెడ్డి ఒక్క పైసా తెచ్చింది లేదని విమర్శించారు. ' గుజరాత్ లో కూడా వంతెన కూలి 180 మంది మరణించారు. కిషన్ రెడ్డి లాగా తాము రాజకీయాలు చేయలేదని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కి గత ఎనిమిదేళ్లలో 65 వేల కోట్ల రూపాయలు కేటాయించామని, ఇంత అభివృద్ధి గతంలో ఎప్పుడైనా జరిగిందా అని ప్రశ్నించారు. గతం లో జరిగిన అన్ని ప్రమాదాల్లో బాధితులకు నష్ట పరిహారం అందజేశామని గుర్తు చేశారు. బీహార్ కు చెందిన వ్యక్తులు ఇక్కడ ప్రమాదం లో చనిపోతే సీఎం కేసీఆర్ స్వయంగా ఆ రాష్ట్రానికి వెళ్లి ఎక్స్‌గ్రేషియా చెక్కు లు ఇచ్చారని తెలిపారు.

# ఏపికి కేటాయించిన 15మంది ఇక్కడే...

**మొదటి పేజీ తరువాయి..**

అధికారులు అక్కడే పనిచేయాలని అన్నారు. మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ తో పాటే ఇతరులను కూడా వారికి కేటాయించిన స్థానాల్లో పంపించాలని రఘునందన్ రావు అన్నారు. డీజీపీని కూడా ఏపీ కేడర్ కు కేటాయించారని.. ఆయనను కూడా అక్కడికే పంపించాలని డిమాండ్ చేశారు.

ఐఏఎస్ ల కేటాయింపు కేసుపై ఈ నెల 27న విచారణ జరుగుతుందని చెప్పారు. 13 మందిపై 13 సార్లు వేర్వేరుగా పిటిషన్లు, తీర్పులతో సమయం వృథా కాకుండా ఈ కేసు మొత్తాన్ని ఒకటిగా పరిగణించి తీర్పు ఇవ్వాలని కోరారు. వీరు ఇక్కడే తిష్ట వేయడంలో ఆంతర్యమేమిటని అన్నారు. మియాపూర్ భూ కుంభకోణంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ పై సీఎస్ చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు డిమాండ్ చేశారు. సర్వే నంబర్ 78 కి సంబంధించిన భూముల కేటాయింపులో రంగారెడ్డి జిల్లా అమోయ్ కుమార్ పక్షపాత ధోరణి చూపించారని విమర్శించారు. 8 ఎకరాలు తీసుకున్న వ్యక్తికి ఒక న్యాయం..40 ఎకరాలు తీసుకున్న వ్యక్తికి మరో న్యాయమా అని ప్రశ్నించారు. కలెక్టర్ అమోయ్ కుమార్ అందరికీ ఒక న్యాయం చేయరా అని అన్నారు. తమ లేఖను ఫిర్యాదుగా పరిగణించి కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని సీఎస్ ను కోరారు. తమకు 10 రోజులు సమయ మిస్తే మియాపూర్ భూకుంభకోణంపై మరింత సమాచారం ఇస్తామని రఘునందన్ రావు అన్నారు. మీడియా ముందే సీఎస్ కు ఫోన్ చేసిన రఘునందన్ రావు అపాయింట్ మెంట్ కావాలని కోరారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు ఎప్పుడు అపాయింట్ మెంట్ ఇచ్చినా కలుస్తామని చెప్పారు. సోమేశ్ కుమార్ సీఎస్‌గా ఉన్నప్పుడు తన ఫోన్ కాల్ అటెండ్ చేయలేదని.. ఆయన తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యాక కాల్ చేయగానే లిఫ్ట్ చేశారని అన్నారు.




# ఆగస్టు నాటికి 10 లక్షల మందికి ఉద్యోగాలు

**మొదటి పేజీ తరువాయి..**

ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రితో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రానున్న కాలంలో కేంద్ర ప్రభుత్వం మరిన్ని ఉద్యోగాలు భర్తీ చేయనుందని కిషన్ రెడ్డి చెప్పారు. దేశంలో యువశక్తి చాలా ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగం పొందిన వారు ఒక ఉద్యోగంలా కాకుండా సేవాభావంతో చేయాలని, దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో కొత్తగా చేరిన రిక్రూటర్లతో ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా సంభాషించారు. 'రోజ్‌గార్ మేళా' మన సుపరిపాలనకు గుర్తింపుగా మారిందని మోడీ అన్నారు. తమ వాగ్దానాలను నిలబెట్టుకుంటున్నామనడానికి ఇదే నిదర్శనమని చెప్పారు. తాము నిరంతరం ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు కట్టుబడి ఉన్నామన్న ప్రధాని... మౌలిక సదుపాయాల అభివృద్ధితో అవకాశాలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు.

# బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి..**

మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర క్రీడల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్‌కు విజ్ఞప్తి చేస్తున్నాం' అని పునియా అన్నారు. మరోవైపు రెజ్లర్లు భారత ఒలింపిక్ సంఘానికి లేఖ రాశారు. భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఐఓఏ ప్రెసిడెంట్ పీటీ ఉషకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

యువ మహిళా రెజ్లర్లపైన కూడా బ్రిజ్ భూషణ్ వేధింపులకు పాల్పడుతున్నట్లు అనేక మంది ఫిర్యాదు చేసినట్లు ఆ లేఖలో తెలిపారు. రెజ్లర్ వినేశ్ పోగట్‌ను చిత్రహింస పెట్టినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఒలింపిక్స్‌లో మెడల్ రాకపోవడంతో ఆమెను టార్చర్ చేశారని తోటి రెజ్లర్లు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భారత ఒలింపిక్ సంఘానికి లేఖ రాశారు. భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఐఓఏ ప్రెసిడెంట్ పీటీ ఉషకు రాసిన లేఖలో పేర్కొన్నారు. యువ మహిళా రెజ్లర్లపైన కూడా బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ వేధింపులకు పాల్పడుతున్నట్లు అనేక మంది ఫిర్యాదు చేసినట్లు ఆ లేఖలో తెలిపారు. పీటీ ఉషకు రాసిన లేఖలో టోక్యో ఒలింపిక్స్ మెడల్స్ గ్రహీతలు రవి దహియా, బజ్‌రంగ్ పూనియాలు ఉన్నారు. రియో గేమ్స్‌లో బ్రాంజ్ మెడల్ గెలిచిన సాక్షీ మాలిక్, వరల్డ్ చాంపియన్‌షిప్ రెజ్లర్ దీపక్ పునియా కూడా ఉన్నారు. భారత రెజ్లింగ్ సమాఖ్యను రద్దు చేయాలని, ఆ శాఖ అధ్యక్షుడిని తొలగించాలని రెజ్లర్లు డిమాండ్ చేశారు. రెజ్లింగ్ సమాఖ్యకు చెందిన కొత్త కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# కరీంనగర్ విత్తన క్షేత్రం, గోదాముల నిర్మాణం, శిక్షణ కేంద్రం కోసం కృషి చేస్తాను

**(మొదటి పేజీ తరువాయి)**

చేస్తామని వారు వినోద్ కుమార్ కు తెలిపారు. రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థకు కరీంనగర్ శివారులోని కొత్తపల్లిలో ఐదు (5) ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గోదాముల స్థలాన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీ కోసం ప్రతిపాదించిన నేపథ్యంలో, అందుకు ప్రత్యామ్నాయంగా విత్తన అభివృద్ధి సంస్థకు జిల్లాలో మరో చోట 50 ఎకరాల భూమిని కేటాయించాలని రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మేనేజింగ్ డైరెక్టర్ కేశవులు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మంత్రుల నివాసంలోని క్యాంప్ కార్యాలయంలో వినోద్ కుమార్‌తో రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మేనేజింగ్ డైరెక్టర్ కేశవులు సమావేశమయ్యారు. తోటపల్లి, రుక్మాపూర్, బెజ్జంకి ప్రాంతాల్లో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, ప్రత్యామ్నాయంగా అక్కడ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థకు భూమిని కేటాయించే అవకాశం ఉందని వినోద్ కుమార్ కు జిల్లా కలెక్టర్ ఆర్.వీ. కర్ణన్ నివేదించారు.

రాష్ట్ర బీ.సీ. సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తో కలిసి ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు దృష్టికి తీసుకెళ్ళి తగిన చర్యలు తీసుకుంటామని బోయినపల్లి వినోద్ కుమార్ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్, ఎండీలకు హామీనిచ్చారు.

# కొనసాగుతున్న రెజ్లర్ల ఆందోళన

**మొదటి పేజీ తరువాయి..**

ఆరోపణలు చేశారు. తమకు న్యాయం జరగకపోతే ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆందోళన కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఇది కేవలం మహిళా రెజ్లర్లకు మాత్రమే సంబంధించిన విషయం కాదని, రెజ్లందరికీ సంబంధించినదని వారంటున్నారు. రెజ్లర్లు అందరూ తమకు సంఘీభావం తెలిపారని చెప్పారు. తమ ప్రాణాలకు ముప్పు ఉందని కూడా వారు ఆందోళన వ్యక్తం చేశారు. జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న ధర్నాలో ఒలింపిక్ కాంస్య పతక విజేతలు సాక్షి మాలిక్, భజ్‌రంగ్ పూనియా, ప్రపంచ చాంపియన్‌షిప్ పతక విజేతలు సరితా మోర్, సంగీతా ఫొగట్, సత్యవర్త్ మాలిక్, జితేందర్, సుమిత్ మాలిక్ సహా 30 మంది టాప్ రెజ్లర్లు పాల్గొన్నారు. ఈ విషయంలో ప్రధానమంత్రి, హోం మంత్రి కలుగజేసుకొని తక్షణమే బ్రిజ్ భూషణ్‌ను పదవి నుంచి తొలగించాలని వీరంతా కోరారు. మరోవైపు జంతర్ మంతర్ వద్ద ఆందోళన విరమించకపోతే రెజ్లర్లపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని భారత రెజ్లింగ్ సమాఖ్య యోచిస్తున్నట్లు సమాచారం. బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై మహిళా రెజ్లర్లు చేసిన ఆరోపణలు తీవ్రమైనవని, సత్వరమే చర్యలు తీసుకుంటున్నామని, కేంద్ర క్రీడల మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ తెలిపారు.భారత రెజ్లింగ్ సమాఖ్యకు నోటీసులు పంపామని, 72 గంటల్లోగా స్పందించాలని సూచించామన్నారు. బీజేపీ నేత, ఉత్తరప్రదేశ్‌లోని కైసర్‌గంజ్ లోక్‌సభ ఎంపీ అయిన 66 ఏళ్ల బ్రిజ్ భూషణ్.. 2011 నుంచి జాతీయ రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. 2019 ఫిబ్రవరిలో వరుసగా మూడోసారి భారత రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌గా ఎన్నికయ్యారు. మరోవైపు రెజ్లర్లు చేసిన ఆరోపణలను బ్రిజ్ భూషణ్ కొట్టిపారేశాడు. వినేశ్‌ను చంపేస్తానంటూ బెదిరింపులకు దిగాననడంలో కూడా వాస్తవం లేదన్నాడు. మహిళా రెజ్లర్లలో ఒక్కరినైనా లైంగికంగా వేధించానని నిరూపిస్తే ఉరేసుకుంటానని అన్నాడు. 'ఇదంతా కుట్ర. ఓ పెద్ద పారిశ్రామికవేత్త వెనకుండి ఇదంతా నడిపిస్తున్నాడని ఆరోపించారు. ఈసారి రెజ్లింగ్ సమాఖ్యలో కొత్త పాలసీ, నిబంధనలు ప్రవేశపెట్టామని, ఇవి రెజ్లర్లకు నచ్చకపోవడంతో ఇలా ఆందోళన బాట పట్టారని బ్రిజ్ భూషణ్ అన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణం కాదు

**మొదటి పేజీ తరువాయి..**

ప్రమాదానికి సంబంధించి సమాచారం అందడంతో వెంటనే భవనానికి విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు వివరించారు. ఒక వేళ షార్ట్ సర్క్యూట్ జరిగి ఉంటే మీటర్లు, తీగలు పూర్తిగా కాలిపోయేవని వివరించారు. అగ్ని ప్రమాదం ఘటనపై అధికారులు



విచారణ చేపట్టారు. ఘటనాస్థలానికి వెళ్లిన జీహెచ్ఎంసీ అధికారులు బిల్డింగ్‌ను పరిశీలిస్తున్నారు. పొగ దట్టంగా కమ్మేయడం, వేడి కారణంగా లోపలకు వెళ్లడం కష్టంగా మారింది. బిల్డింగ్‌లో ఐరన్ ర్యాక్‌లు ఏర్పాటు చేసి టన్ల కొద్దీ బట్టలను నిల్వచేసినట్లుగా అధికారులు గుర్తించారు. ఫ్యాబ్రిక్ కావడంతో మంటలు వేగంగా వ్యాపించి ఉంటాయని అనుమానిస్తున్నారు. మరోవైపు గంటల తరబడి మంటలు కొనసాగడంతో భవనం పటిష్టతపై అనుమానాలు నెలకొన్నాయి. టెక్నికల్ టీం, స్ట్రక్చరల్ ఇంజనీర్స్ భవనాన్ని పరిశీలించిన అనంతరం కూల్చివేతపై నిర్ణయం తీసుకుంటారని అధికారులు పేర్కొంటున్నారు. మంటలు వ్యాపించిన భవనంతో పాటు చుట్టుపక్కల ఉన్న భవనాల పటిష్టతను సైతం అధికారులు పరిశీలిస్తున్నారు.

అగ్ని ప్రమాదం జరిగిన డెక్కన్ స్టోర్స్‌లో ముగ్గురు కార్మికులు చిక్కుకు పోయారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మంటలు చెలరేగిన సమయంలో మంటలు రాగానే 17 మంది భవనం నుంచి బయటకు వచ్చారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. సామగ్రి తెచ్చేందుకు వెళ్లి ముగ్గురు లోపల చిక్కుకుపోయారని పేర్కొన్నారు. అయితే, చిక్కుకుపోయిన కార్మికులు గుజరాత్‌కు చెందిన కార్మికులు జునైద్ (25), జహీర్ (22), వసీం (32)గా తెలిపారు. అయితే, భవనంలో చిక్కుకుపోయిన ఒకరు మృతి చెందినట్లుగా సమాచారం. ప్రమాదం తర్వాత ముగ్గురు ఆచూకీ కనిపించకుండా పోయింది. ఈ నేపథ్యంలో భవనంలోనే చిక్కుకుపోయి ఉంటారని అనుమానిస్తు న్నారు. అయితే, కనిపించకుండా పోయిన ముగ్గురిలో ఒకరి మృతదేహం రెండో ఫ్లోర్‌లో అధికారులకు కనిపించినట్లుగా సమాచారం. అయితే, దీనిపై అధికారికంగా ప్రకటించలేదు. డెక్కన్ స్టోర్ భవనం యజమాని జావేద్ పరారీలో ఉన్నట్లు తెలుస్తున్నది.

# 27 నుంచి ప్రభుత్వ టీచర్ల పదోన్నతులు

### బదిలీల పక్రియ - అధికారులతో సమీక్షించిన మంత్రి సబిత

**హైదరాబాద్,జనవరి20(ప్రజామంటలు):** ఈ నెల 27వ తేదీ నుంచి ప్రభుత్వ టీచర్ల పదోన్నతులు, బదిలీల పక్రియ ప్రారంభం కానుంది. రాష్ట్రంలోని టీచర్ల పదోన్నతులు, బదిలీలపై విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలకు సంబంధించి మంత్రి సబితా ఇంద్రారెడ్డి బషీర్‌బాగ్‌లోని విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ కార్యదర్శి వాకటి కరుణ, పాఠశాల విద్యా డైరెక్టరేట్ దేవసేన, ఇతర అధికారులతో సమీక్షించారు. ఈ నెల 27 నుంచి దీనికి సంభందించిన పక్రియను ప్రారంభించాలని, మరియు పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సమగ్ర షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలని మంత్రి ఆదేశించారు.



# మెంతన అబ్బయ్య మృతి

### 100 కే.జీ.ల బియ్యం అందజేసిన ఎంపీటీసీ గుగ్గిల్ల నర్సయ్య

**జనగామ జనవరి 20 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం నేలపోగుల గ్రామానికి చెందిన మెంతన అబ్బయ్య అనారోగ్యంతో మృతి



చెందగా శుక్రవారం కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంగా ఆర్థిక సహాయంగా 100 కేజీల బియ్యాన్ని ఎంపీటీసీ గుగ్గిల్ల నర్సయ్య అందించారు. వీరితోపాటు ఉపసర్పంచ్ ఆవుల ఎల్లమ్మ, సీనియర్ నాయకులు ఆకుల సత్తయ్య, గుగ్గిళ్ళ సామిల్, గుగ్గిళ్ళ రామచంద్రయ్య, మైల ఉప్పలయ్య, గుగ్గిళ్ళ అబ్బసాయిలు, జోగు ఆంజనేయులు, వడ్లకొండ సత్తయ్య, జోగురాజు, యువజన కాంగ్రెస్ నాయకులు ఆవుల హరీష్, గొల్లనకొండ యాదయ్య, అబ్బ సాయిలు, మెంతన సోమయ్య, ఎల్లేష్, కమ్మరి సత్తయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ మినిస్టీరియల్
# ఉద్యోగులకు క్యాలెండర్ ఆవిష్కరణ

**జనగామ జనవరి 20 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్



అసోసియేషన్ జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలండర్ ను జనగామ జిల్లా పరిషత్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ సి.ఇ.ఓ యస్. వసంత, అధ్యక్షులు చింత విక్రమ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు కూచన రాజు, కోశాధికారి సోమనర్సయ్య, స్టేట్ కౌన్సిలర్ వేణుగోపాల్, రాజేంద్ర ప్రసాద్, రాంచందర్, శ్యామ్ సుందర్, ముఖ్య సలహాదారులు రమేష్ పాల్గొన్నారు.

## కంటి వెలుగు క్యాంప్
# ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**జనగామ జనవరి 20 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, లింగాల ఘనపూర్ మండలం,నెల్లుట్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న కంటి వెలుగు క్యాంప్ ను శుక్రవారం ఆకస్మిక



తనిఖీ చేశారు. క్యాంపు కు వచ్చిన బెనిఫిషర్స్ కు అందున్న వైద్య పరీక్షలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బెనిఫిషర్స్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని పరీక్షలకు అవసరం మైన అన్ని సిద్ధంగా ఉంచుకోవాలని మందులు, గ్లాస్ లు, వెంటనే అందించాలని, క్యాంప్ లో బెనిఫిషర్స్ కు త్రాగు నీరు, కుర్చీలు సమకూర్చాలన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ జనగామ మండలం, ఓబులకేశవాపూర్ గ్రామంలో జరుగుతున్న కంటి వెలుగు క్యాంప్ ను తనిఖీ చేసి బెనిఫిషర్స్ తో మాట్లాడి అందుతున్న వైద్య పరీక్షల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి కె.ఆర్. లత , కంటి వెలుగు లైజన్ ఆఫీసర్ రోజారాణి, డాక్టర్ కరుణాకర్ రాజు, తహసిల్దర్ అంజయ్య, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మలబార్ గోల్డ్ ఉపకార వేతనాల పంపిణీ

**గొల్లపల్లి జనవరి 19 (ప్రజామంటలు):** గొల్లపెల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 27 మంది విద్యార్థులకు మలబార్ గోల్డ్ సంస్థ వారు 2,16,000/- రూపాయల ఉపకార వేతనాలను అందించారు. శుక్రవారం కళాశాలలో మలబార్ గోల్డ్ సంస్థ




విద్యార్థులకు చెక్కులు అందించారు. ఒక్కొక్క విద్యార్థికి 8,000 రూపాయల చొప్పున ఉపకార వేతనం అందింది. విద్యలో ముందంజలో ఉండి ఆర్థికంగా వెనుకబడి ఉన్న విద్యార్థులకు ఈ ఉపకార వేతనాలను అందించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు . రాబోయే సంవత్సరం మరింత మంది విద్యార్థులకు సంస్థ నుండి ఉపకార వేతనాలు అందించుట కృషి చేస్తామని వారు తెలిపారు . కళాశాల ప్రిన్సిపాల్ ఏనుగుల మల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంస్థ ప్రతినిధులు విక్కీ, శ్రీనివాస్, కళాశాల లెక్చరర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఐ (ఎంఎల్) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

### ఆర్థిక సంక్షోభం వైపు నెట్టివేసిన మోడీ విధానాలు
### కొద్ది మంది చేతుల్లో పోగైన దేశ సంపద
### విద్వేషాలను రెచ్చగొడుతున్న పాలకులు
### సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా

**దేవరుప్పుల జనవరి 20 (ప్రజామంటలు):** సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ 11వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా కోరారు. శుక్ర వారం జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం కామ్రేడ్ షేక్ బందగి స్మారక స్తూపం వద్ద జాతీయ మహాసభల కరపత్రాలను పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి మాన్యపు బుజేందర్ తో కలిసి మాట్లాడారు. ఫిబ్రవరి 15 నుంచి 20 వరకు బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరుగుతున్నాయని, గత ఐదు సంవత్సరాలలో పార్టీ నిర్వహించిన కార్యక్రమాలను సమీక్షించుకొని, రానున్న ఐదేళ్ల కాలంలో చేయాల్సిన పోరాటాలను, కార్యాచరణను ఈ మహాసభల్లో నిర్ణయించనున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న మతోన్మాద, పెట్టుబడిదారి ఆర్థిక విధానాలు సంక్షోభం వైపు నెట్టివేశాయని తెలిపారు. వీటి ఫలితంగా దేశం ప్రజల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. 10% సంపన్నుల చేతుల్లో 50% పైగా సంపద పేరుకు పోయిందని తెలిపారు. ప్రపంచ శతకోటీశ్వరులలో భారత్ మూడో స్థానంలో ఉందని, తలసరి ఆదాయంలో 158 స్థానానికి పడిపోయిందని తెలిపారు. పెట్టుబడిదారుల సంపద పెరిగిపోవడానికి సామాన్యుల పరిస్థితి అగమ్య గోచరంగా మారటానికి మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలే కారణమని విమర్శించారు. 8 ఏళ్లలో 11 లక్షల కోట్లు బడా పెట్టుబడిదారుల బ్యాంకు రుణాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, లౌకికవాదం, సమానత్వం, సామాజిక న్యాయం, సమైక్య స్ఫూర్తి తుంగలో తొక్కబడుతున్నాయని తెలిపారు. ఆర్ఎస్ఎస్ సంస్థలు ప్రజల్లో విద్వేషాలను రెచ్చగొడుతున్నాయని, మతం పేరుతో ప్రజలను విభజిస్తున్నారని మండిపడ్డారు. మతోన్మాద ఫాసిస్ట్ పన్నాగాలను తిప్పి కొట్టాలని, పాసిజాన్ని ఓడించి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తుని అంధకారం చేసే పాలకులని, ప్రభుత్వాలను ఎదుర్కొంటూ ప్రజల పక్షాన నిత్యం సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ ప్రజా ఉద్యమాలను నిర్మిస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాలకుపైగా పార్టీ విస్తరించిందని, బీహార్లో 12 మంది



ఎమ్మెల్యేలు గెలుపొందారని, జార?ండ్ రాష్ట్రంలోనూ ప్రాతినిధ్యం కలిగి ఉందని తెలిపారు. దేశంలో ఫాసిస్ట్ ప్రమాదం ఉంచుకొస్తున్న తరుణంలో మారుతున్న రాజకీయ సామాజిక పరిస్థితుల్లో అనుసరించాల్సిన రాజకీయ ఎత్తుగడలను, భవిష్యత్తు కార్యాచరణను నిర్ణయించుకునేందుకు పార్టీ మహాసభలు జరుగుతున్నాయన్నారు. ఫిబ్రవరి 15న పాట్నా నగరంలో సేవ్ డెమోక్రసీ సేవ్ ఇండియా ర్యాలీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని, మహాసభలను విజయవంతం చేయాలని, ప్రజా పోరాటాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు జీడి సోమయ్య, మండల నాయకులు చింత భాస్కర్ మహారాజ్, తూర్పాటి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభం

### 1378 మందికి వైద్య సేవలు

**గొల్లపల్లి జనవరి 20 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ గ్రామంలో జెడ్పీ హై స్కూల్ వేదికగా ఎల్ఎం కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ మరియు ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై జగిత్యాల



అదుపు కలెక్టర్ మంద మకరంద్ వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ రోజు మెగా వైద్య శిబిరంలో పరిసర గ్రామాల నుండి పెద్దసంఖ్యలో ప్రజలు వైద్య సేవల కోసం తరలివచ్చారు. మొత్తం 1378 మందికి వైద్య సేవలు అందించారు. ఇందులో 470 మందికి రోగ నిరోధక పరీక్షలు, 113 మందికి ఎక్సరేలు, 76 మందికి ఈ.సి.జీ పరీక్షలు, 486 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 124 మందికి కళ్ళజోళ్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గోస్కుల జలెంధర్, యంపిపి నక్క శంకరయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హన్మాండ్లు, వైస్ చైర్మన్ లింగారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గందె వెంకట మాధవ రావు, మండల యూత్ అధ్యక్షుడు చెవుల రవింధర్, వైస్ చైర్మన్ కూన రాజేందర్, గ్రామ సర్పంచ్ కందుకూరి పద్మ రవీందర్, పార్టీ అధ్యక్షులు రమేష్ జడ్పీ కోఆప్షన్ షేక్ అంజద్, యంపిటిసి మహబూబ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు లింగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ గంగాధర్, గ్రామ శాఖ అధ్యక్షులు తొట్ల లక్ష్మీరాజం, మండల కోఆప్షన్ మహమూద్ అలీ, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి తాండ్ర స్వామి,



రైతు బంధు సమితి సభ్యులు కనుకయ్య, వివిధ గ్రామాల సర్పంచ్ లు, యంపిటిసిలు, ఆర్ఎంపి వైద్యులు, ఆశ కార్యకర్తలు స్థానిక వైద్య సిబ్బందితో పాటు హాస్పిటల్ నుండి వచ్చిన వైద్యులు, ఎల్ఎం కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సభ్యులు సేవలను అందించారు.

# హుస్నాబాద్ పట్టణంలో 5 కె. రన్


**హుస్నాబాద్ 20 జనవరి (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణంలో శుక్రవారం హుస్నాబాద్ రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉదయం 6:00 గంటలకు అంబేద్కర్ చౌరస్తాలో (ఆంటీ 4 జి. రన్) గంజాయి, గాంబ్లింగ్, గుట్కా, గేమింగ్ కి వ్యతిరేకంగా 5 కే రన్ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా సిద్దిపేట అడిషనల్ డీసీపీ మహేందర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ ఐలేని అనిత హుస్నాబాద్ సిఐ ఎర్రల్ల కిరణ్ మరియు ఎస్ఐ శ్రీధర్ లతో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ అడ్మిన్ ఎస్. మహేందర్ మాట్లాడుతూ.... మహిళలు పురుషులు బాలబాలికలు ప్రతిరోజు ఈ వాకింగ్, రన్నింగ్, యోగ క్రమం తప్పకుండా చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఇంట్లో మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. సంకల్పబలం ముఖ్యమైనదని దాని ద్వారానే ముందుకు వెళ్లాలని సూచించారు. ఆస్పత్రుల వెంబడి తిరగవద్దు అంటే అనారోగ్యం రాకుండా ఉండాలంటే తప్పకుండా వాకింగ్, రన్నింగ్ చేయాలని సూచించారు. త్వరలో మరో కార్యక్రమంతో మహిళలను ప్రోత్సహిస్తామని తెలిపారు. మనలో మార్పు వస్తే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అనిత శ్రీనివాస్ రెడ్డి రన్ లో గెలుపొందిన



మహిళలకు బాల బాలికలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆమెన గళ్ళ రమేష్, సభ్యులు, టీచర్లు వెంకట్ నరసయ్య, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి కొప్పుల, ఎమ్మెల్యే సంజయ్ కుమార్
# చిత్రపటాలకు పాలాభిషేకం

**జగిత్యాల జనవరి 20 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా సమీప గ్రామాల ప్రజలంతా టౌన్ మాస్టర్ ప్లాన్ ను వ్యతిరేకించగా, దానిని రద్దు పరచాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జగిత్యాల పురపాలక సంఘం, కౌన్సిల్ లో మున్సిపల్ చేర్ పర్సన్ బోగ శ్రావణి ప్రవీణ్





ఏకగ్రీవ తీర్మానం చేశారు. వారిని అభినందించి ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి కొప్పుల, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన తిమ్మాపూర్, రఘురాములకోట ప్రజలు, నాయకులు. పాల్గొన్న బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కల్లూరి హరీష్, మోహన్ రెడ్డి, సాగర్, రాజు, రాజేష్, శ్రీను, రాజేంధర్, రైతులు జవ్వాజీ గంగాధర్, ముత్యాల లచ్చం, ముత్యాల రాజన్న తదితరులు.

# నేడే తెలంగాణా ఉద్యమకారుల మహాసభ

**హైదరాబాద్ జనవరి 20 (ప్రజా మంటలు):** హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో ఈ రోజు సాయంత్రం 3 గంటలకు 1969




తెలంగాణా ఉద్యమకారుల మహాసభ నిర్వహిస్తున్నట్లు మేచినేని కిషన్ రావు మాజీ మంత్రి, చక్రహరి రామ రాజు రాష్ట్రఅధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ సుదర్శన్ రావు, మార్త సత్యనారాయణ లు తెలిపారు. ఇందులో పలువురు ఉద్యమనేతలు పాల్గొని ఉద్యమకారులకు పెన్షన్ లు, ఉచిత వైద్యం, రవాణా లో రాయితీలు మరియు వారి పిల్లలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ సభకు ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రేవంతరెడ్డి కాంగ్రెస్, బీఎస్పీ ప్రవీణ్ కుమార్ మరి కొందరు ప్రతి పక్షాల నాయకులు పాల్గొననున్నారు. ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు మార్త సత్యనారాయణ కోరారు.

## విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్
# పాఠశాలల సందర్శన

**ధర్మపురి జనవరి 20 (ప్రజామంటలు):** ధర్మపురి మండలంలో పీఎం శ్రీ పథకానికి ప్రాథమిక స్థాయిలో అర్హత పొందిన దోనూర్ ప్రాథమిక



పాఠశాల మరియు దొంతపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ పెగుడ రాజీవ్ సందర్శించి, సంబంధిత పాఠశాలల అప్లికేషన్లను క్షేత్రస్థాయిలో పొందుపరిచిన అంశాలను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మన ఊరు మనబడి పథకాన్ని పాఠశాలలు సద్వినియోగం చేసుకొని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ వెంట మండల విద్యాధికారి బత్తుల భూమయ్య సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాశెట్టి రమేష్, అంజయ్య మరియు సిఆర్పి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభ
# జిల్లా కార్యదర్శిగా తోట సతీష్ ముదిరాజ్

**చిగురుమామిడి జనవరి 20 (ప్రజామంటలు):** కరీంనగర్ ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శిగా ఇందుర్తి గ్రామ ఉప సర్పంచ్ తోట సతీష్ ముదిరాజ్ ను నియమిస్తూ ఉమ్మడి జిల్లా ముదిరాజ్ మహాసభ



అధ్యక్షులు గుర్రాల మల్లేశం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘ బలోపేతానికి, జాతి ప్రయోజనాలకోసం కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో కరీంనగర్ ఉమ్మడి జిల్లా సంఘం అధ్యక్షులు గుర్రాల మల్లేశం ముదిరాజ్, కొత్తపల్లి జెడ్పిటిసి పిట్టల కరుణ-రవీందర్ ముదిరాజ్, చిగురుమామిడి జడ్పిటిసి గీకురు రవీందర్, కరీంనగర్ జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు పోలు లక్ష్మణ్ ముదిరాజు, గంగాధర కనకయ్య ముదిరాజ్, చొప్పరి వేణు, పులి నర్సయ్య అధ్యయన వేదిక జిల్లా చైర్మన్ శ్రీ బందారి భూమేష్ ముదిరాజుతో పాటు ఉమ్మడి జిల్లా ముదిరాజ్ సంఘ నాయకులు పాల్గొన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బండ ప్రకాష్, గుర్రాల మల్లేశం, గీకురు రవీందర్ మరియు ముదిరాజ్ సంఘ నాయకులకు తోట సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.



జనగామ జిల్లా కేంద్రంలో భాను చందర్ పుట్టినరోజు సందర్భంగా ఫ్యామిలీ సహకారంతో మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగామ శామీర్ పేట అతిథి ఆశ్రమంలో సమీపంలో నివసిస్తున్న చిన్నపిల్లలకు అన్నదానంలో పాల్గొన్న ఫౌండేషన్ తుంగ కౌశిక్, ఎండి అబ్బాస్, పరుశరాములు, అనిల్, భానుచందర్, మిత్రులు సంపత్, శివ రామ్, కిషన్, పరశురాములు, జయంత్, సాయి కిరణ్.

# ఎవరి రాజకీయం కోసం ఉత్తరాంధ్ర పలవరింత?

మరో ఏడాదిలో అంటే వచ్చే ఏడాదే 2024లో ఎపి ఎన్నికలు జరుగబోతున్నాయి. సార్వత్రిక ఎన్నికలతో పాటే ఎపి ఎన్నికల షెడ్యూల్ వెలువడనుంది. ఇప్పటికే మరోమారు విజయంపై వైసిపి అధినేత, సిఎం జగన్ ధీమాగా ఉన్నారు. టిడిపి తమ దరిదాపుల్లో లేదన్న భరోసా కల్పిస్తున్నారు. టిడిపి కూడా ఇదే తరహా అంచనాలతో ఉంది. వైసిపికి రోజులు దగ్గర పడ్డాయని చెబుతోంది. ఈ క్రమంలో మరో ఏడాది ఎన్నికలకు వెళుతున్న క్రమంలో ఎపికి రాజధాని అన్నది లేకుండా పోయింది. మూడు రాజధానాల ఆటలో అసలు రాజధాని లేకుండా పోయింది. విశాఖను రాజధాని చేస్తామని, ఇదిగో అదిగో విశ్వాఖ అంటూ ఊరిస్తున్నా విశాఖపట్టణం కూడా రాజధాని కావడం అంత సులువు కాదని తెలుస్తోంది. నిజానికి విశాఖను రాజధాని చేసి అభివృద్ధి చేసినవా బాగుండేది. ఇకపోతే విశాఖను రాజధాని చేయకుటే ఉత్తరాంధ్రను ప్రత్యేక రాష్ట్రం చేయాలన్న డిమాండ్‌ను మంత్రి ధర్మాన ప్రసాదరావు తెరపైకి తెచ్చారు. ఇదంతా కూడా మూడు రాజధాను ల డిమాండ్‌ను ముందుకు తీసుకుని వెళ్లడానికా లేక ..టిడిపిని టార్గెట్ చేయడానికా అన్నది తెలియదు. ఉత్తరాంధ్ర డిమాండ్‌పై ఇప్పుడు ధర్మాన ప్రసాదరావు చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని రేపాయి. ఆయన రాజకీయ జీవితంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ధర్మాన ప్రసాద రావు ఇటీవల ఉత్తరాంధ్ర ప్రత్యేక రాష్ట్రం డిమాండ్ జోరుగా వినిపిస్తున్నారు. ధర్మాన ప్రసాదరావు చేస్తున్న వ్యాఖ్యలు సొంత పార్టీ నేతలకు సైతం దిమ్మతిరిగేలా చేస్తున్నాయి. చంద్రబాబు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పర్యటన తర్వాత ధర్మాన ప్రత్యేక రాష్ట్రం డిమాండ్‌ను ఎత్తుకున్నారు. చంద్రబాబు సీఎం అయితే అమరావతినే రాజధానిగా కొనసాగిస్తారు. అదే జరిగితే.. విశాఖ కేంద్రంగా ప్రత్యేక రాష్ట్రం కావాలంటు న్నారు. అయితే.. ఇప్పట్లో మూడు రాజధానులు ఏర్పాటు చేయటం సాధ్యం కాదు.. పైగా జగన్‌పై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతోంది. ఆ నేపథ్యంలోనే మంత్రి ధర్మాన ప్రత్యేకవాదం ఎత్తుకున్నారనే చర్చ జరుగు తోంది. ధర్మాన మాత్రం ఉత్తరాంధ్ర ప్రత్యేక రాష్ట్రం కావాలని డిమాండ్ చేయడం వెనుక ఆంతర్యం ఏంటో అర్థం కాని పరిస్థితి. అంతేకాదు.. పార్టీ పెద్దల ఆదేశాల మేరకే ధర్మానప్రత్యేక వాదాన్ని ఎత్తుకున్నారనే వాదన కూడా వినిపి స్తోంది. ఏనాడూ ఉత్తరాంధ్ర జిల్లాల వెనుకబాటు నివారణకు చర్యలు చూపని ఆయన.. తాజాగా చేస్తున్న రాజకీయ వ్యాఖ్యల వెనుక ఏదో రహస్య ఎజెండా దాగి ఉందనే రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఒకటి, రెండు సార్లు కాదు. అనేక సార్లు... ఇదే ప్రకటన చేస్తూ వస్తున్నారు. వైసిపి అధిష్టానం నుండి దీనిపై ఎలాంటి స్పందన



ఇప్పటివరకూ లేదు. అధిష్టానం సమ్మతితోనే ఈయన ఈ ప్రకటనలు చేస్తున్నారా? లేక వారే ఈయనతో చేయిస్తున్నారా? అలాంటిదే అయితే, రాష్ట్రంలో మరో వేర్పాటువాదాన్ని అధికార పార్టీయే ప్రోత్సహిస్తోందని భావించవలసి వస్తుంది. రాష్ట్ర రాజధాని విశాఖకు రాకపోతే, విశాఖ రాజధానిగా ప్రత్యేక రాష్ట్రం ఉత్తరాంధ్ర ప్రజలు ఏర్పాటు చేసుకుంటారని మంత్రి ధర్మాన ప్రసాదరావు ఎందుకు అన్నారో తెలి యాల్సి ఉంది. శ్రీకాకుళం చుట్టూ సముద్రం ఉంది. కానీ, ఇక్కడ ఫిషింగ్ హార్బరు కానీ.. జెట్టీ కానీ లేదు. ప్రాజెక్టులు పూర్తికాలేదు. గ్రామాల్లో తాగునీరు లేదు. మేమెలా ఉండాలని ఓ సందర్భంలో ధర్మాన ప్రశ్నించారు. అయితే, అవన్నీ ఎందుకు లేవో, దానికి ఎవరు కారకులో..ఎవరు సమాధానం చెప్పాలి. అధికారం లో ఉన్నది వారే కదా! అంటే వీరి ప్రభుత్వమే, అందులో మంత్రిగా ఉన్న ధర్మాననే సమాధానం చెప్పాలి. అందులోనూ ఈయన ఐదు సార్లు ఎమ్మెల్యే కావడమే కాక, ఐదుసార్లు మంత్రిగా కూడా చేశారు. శ్రీకాకుళం జిల్లాకు రాష్ట్రంలోనే అత్యధికంగా 193 కిలోమీటర్ల సుదూర తీర ప్రాంతముంది. అపార మత్స్య సంపద ఉత్పత్తి అయ్యే భావనపాడు వద్ద ఫిషింగ్ హార్బర్ నిర్మించమని ఎప్పటి నుండో అక్కడి మత్స్యకారుల డిమాండ్ చేస్తున్నారు. మూడేళ్లు దాటినా ప్రభుత్వం ఎందుకు దీనిని పూర్తి చేయలేదన్నది ధర్ఆన తేల్చుకోవాలి. ఎవరు దీనికి అడ్డుపడ్డారో కూడా ధర్మాననే తేల్చాలి. ప్రాజెక్టులు పూర్తి కాకపోవ డానికి, తాగు నీటికి కటకటలాడడానికి కారణమెవరన్నది కూడా ధర్మానకు తెలియంది కాదు. నిజానికి ఈ ప్రాంత అభివృద్ధికి చేసిందేమీ లేదు కానీ, చేసిన అన్యాయమే ఎక్కువ. సముద్ర తీరాన్ని మొత్తం కాలుష్య కారక పరిశ్రమలతో కలుషితం చేసేస్తున్నారు. భూగర్భ జలాలు సైతం కలుషితమై తాగడానికి కూడా నీరు లేక కొన్ని గ్రామాల్లో ప్రజలు తమను తరలించాలని వేడుకుం టున్నారు. స్వంత గ్రామాల నుండే బయటకు పోవాలని కోరుకునేంత తీవ్రంగా కాలుష్యం వెదజల్లబడు తోంది. ఇది చాలదన్నట్లు దేశమంతా తిరస్క రించిన, ప్రమాదకరమైన కొవ్వాడ అణు విద్యుత్ ప్లాంటును ఉత్తరాంధ్ర నెత్తిన రుద్దుతున్నారు. ఈ ప్రాంత అభివృద్ధిపై అంత ప్రేమున్న ధర్మాన ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ కన్నా ముందు ఈ కాలుష్యం నుండి ఉత్తరాంధ్రను, తన స్వంత జిల్లాను కాపాడుకోవాలను కుంటే ఎవరు కాదంటారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన చట్టాన్ని అమలు చేయకుండా తీరని ద్రోహం చేస్తోంది. హక్కుగా రావలసిన ఉత్తరాంధ్ర, రాయల సీమలకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ ఇవ్వలేదు. పదేళ్లయినా ఇంకా విద్యా సంస్థల నిర్మాణం పూర్తి చేయ లేదు. గిరిజన యూనివర్సిటీ నిర్మాణమే ప్రారంభం కాలేదు. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఇవ్వలేదు. సరికదా ఉన్న రైల్వే డివిజన్‌నే ఎత్తేయాలని నిర్ణయించింది.

వీటిపై ఎప్పుడైనా వైసిపి ప్రభుత్వం కేంద్రాన్ని నిలేసిందా అంటే అతీ లేదు. మూడున్నరేళ్లుగా మూడు రాజధానులతో కాలక్షేపం చేశారు. ఇప్పుడు విశాఖను రాజధాని చేస్తామని అంటున్నారు. ధర్మాననేమో ప్రత్యేక ఉత్తరాంధ్ర అంటున్నారు. దీనికి సమాధానం చెప్పాల్సన బాధ్యత వైసిపిదే. సమస్యలను సూటిగా పరిష్కరించి, సూటిగా తమ లక్ష్యాన్ని చెబితే బాగుంటుంది. అంతేగానీ ప్రజలతో చెలగాటమాడితే వారు తగిన సమయంలో తగు విధంగా బుద్ధి చెబుతారు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## 'లంబు-జంబు'

భైరవపురం అనే ఊళ్ళో ఒక రాక్షసి ఉంది. అది ఆ గ్రామం పొలి మేరలో ఉన్న పాతబడ్డ గుహలో నివాసముంటూ..దారిన పోయే వారిని



చంపి తింటూ ఉండేది. దానికి భయపడి ఆ గ్రామానికి వచ్చేందుకు ఎవరూ సాహసించేవారు కాదు.

ఆ రాక్షసిని తరిమికొట్టిన వారికి వెయ్యి వరహాలు బహుమతిగా ఇస్తామని ఆ ఊరి జమీందారు దండోరా వేయిస్తాడు. ఇది తెలుసుకుని లంబు జంబు అనే ఇద్దరు బుడతలు ఆ రాక్షసి ఉంటున్న గుహకి బయలుదేరుతారు.

వెళుతూ మార్గ మధ్యమంలో దొరికిన దుప్పి కొమ్ములు, సగం కాలిన పుర్రె తలలు, మట్టి ఊడల తాడులు పట్టుకుని ఆ గుహలోకి వెళతారు. ఇంత ధైర్యంగా నా ముందుకొచ్చి నిలబడ్డారు. మీరెవరు? అని అడిగింది.

"మేము నీకన్నా పెద్ద రాక్షసులం. ఇది మా ఇల్లు. మర్యాదగా ఇక్కడ్నుంచి వెళ్ళిపో. లేదంటే..మా మాటకు అడ్డు చెప్పిన దుప్పిని చంపి తినేసొచ్చాం. అదేమని ప్రశ్నించిన మనిషిని కూడా ఆరగించేశాం. కావాలంటే చూడు!" అని వాళ్ళు తెచ్చుకున్న ఎముకలు, పుర్రె చూపించే సరికి దెబ్బకి అక్కడ్నుంచి గజగజ వణుకుతూ పారిపోయింది ఆ రాక్షసి.

లంబూ జంబూలు చేసిన సాహసానికి వెయ్యి వరహాలు బహుమతి ఇచ్చి వెయ్యి నోళ్ళ పొగిడారు ఊరి జనులు.

-సుజాత.పి.వి.ఎల్.
సికిందరాబాద్., 77801 53709

## పసి హృదయం...

ఊరు బయట చెత్త కుండీలో అప్పుడే పుట్టిన శిశువును పిల్లులు, ఎలుకలు పీక్కు తింటున్న దృశ్యాన్ని బడికి వెళ్లే శృతి చూసింది. ఆమె ఆ ఊరు బడిలో ఆరవ తరగతి చదువుతున్నది. ఎప్పటిలాగే బడికి వెళ్తుండగా ఈ దృశ్యాన్ని చూసి కలత చెందింది. కీటకాలు,దోమలు పసి పాప చెవులను, పెదవులను, ముక్కును కొరికి తింటున్నాయి . ఆ లిటిల్ బేబీ అరుస్తున్న శబ్దం వినిపించింది. మరోపక్క చెత్తకుండి నుండి దుర్గంధపు వాసన వెలవడుతుంది.

పరిస్థితిని చూసిన శృతి తీవ్ర భావోద్వేగ స్థితికి గురయింది. ఎందుకు ఆ పాపను చెత్తకుండీలో వేశారో అర్థం కాలేదు. బడికి వెళ్లిన శృతికి మనసు ప్రశాంతంగా లేదు. ఎంత మర్చిపోదామనుకున్నా ఆ పసిపాప పరిస్థితి మనసులో గుర్తుకొస్తుంది.దాంతో శృతి ఏదో ఆలోచిస్తూ కూర్చుంది.

ఇంతలోనే బడి గంట మ్రోగింది. ప్రార్థన అయినంక క్లాసులోకి వెళ్లిన శృతి పరిస్థితిని తరగతి టీచర్ గమనించి ఇలా అడిగింది " ఏమిటి శృతి... ఈరోజు అదో రకంగా ఉన్నావు...ఎందుకలా? ఇంటిదగ్గర మీ అమ్మానాన్న తిట్టారా... లేకుంటే హోంవర్క్ చేయలేదా..? అని .

హోంవర్క్ చేశాను టీచర్. మా ఇంటి దగ్గర నన్ను అమ్మానాన్న ఏమీ అనలేదు.

"మరి అదేంటి? ఏదో రకంగా కనిపిస్తున్నావు...? ఎందుకు అంత నీరసంగా వున్నావు ? రోజూ చలాకి గా క్లాస్ లో ఉండే దానివి. మరి ఈరోజు ఏమైంది నీకు? " అని మళ్లీ అడిగింది.

ఏమి లేదు టీచర్. నేను పొద్దున్నే బడికి వస్తుంటే చెత్త కుండీలో పసిపాపను చూశాను. కుక్కలు, పందులు అడ్డగోలుగా కొరికి తింటున్న దృశ్యం కంటబడింది. దాన్ని మరచిపోలేకపోతున్నాను అని శృతి ఏడ్చుకుంటూ చెప్పింది . అంతేగాకుండా ఆ పసిపాపను ఎందుకు అలా పారేశారు టీచర్? అని గుడ్ల నిండా నీళ్లు తెచ్చుకొని ఎంతో హృద్యంగా టీచర్‌ను అడిగింది.

శృతి అడిగిన ప్రశ్నకు క్లాస్ టీచర్ కు ఏమి జవాబు చెప్పాలో మొదట తోయలేదు. టీచర్ కు కూడా కళ్ళు తిరిగినంత పని అయింది. అయ్యో అలాగా....

"నెలలు నిండకముందే చనిపోవడం వల్ల ఎవరో అలా పడేసి ఉంటారేమో" అని టీచర్ నర్మగర్భంగా సమాధానం చెప్పింది.

"అలా అయితే, ఆ పసిపాపను అక్కడ వేయవలసిన పని ఏమిటి? ఒక చోట పూడ్చి పెట్టవచ్చు కదా టీచర్? చెత్త కుండీలో వేయడం వల్ల



జీవరాసులు పీక్కు తింటున్నాయి. అంతేకాదు ఆ పాప కేకలు కూడా వినిపించాయి టీచర్...." అని శృతి ఎంతో ఆర్ధతతో, ఆవేదనతో అంది.

సరే, అయితే వెళ్ళి చూద్దామని, టీచర్, శ్రుతిని తీసుకోని ఆ చెత్త కుప్ప వద్దకు వెళ్లింది. ఇంకా ఆ పాప ఏడుపు వినవస్తుంది. వెంటనే టీచర్ ఆ పసికందును చేతిలోకి తీసుకోంది. అక్కడి నుండి పరుగుపగున వెళ్ళి, ప్రక్కనే ఉన్న ఆస్పత్రిలో పాపను చేర్పించింది.

అప్పుడుగానీ, టీచర్ ఆ సంఘటనకు గల కారణాలు విడమర్చి చెప్పింది. ఆడపిల్ల పుట్టిందన్న బాధతోనో, తొందరపాటు నిర్ణయాలతోనో , తప్పుడు ఆలోచనలతోనో తల్లి గర్భం నుండి బయటికి వచ్చిన శిశువును కావాలని వదిలించుకున్నారని, ఇది మంచి పద్ధతి కాదని, తెలిసి చేసినా తెలియక చేసినా సమాజంలో అది తప్పేనని కూలంకషంగా శృతితో పాటు అందరూ విద్యార్థులకు టీచర్ వివరించింది.. టీచర్ చెప్పిన విషయాన్నంతా శ్రద్ధగా విన్న విద్యార్థులు "ఆడపిల్లగా పుట్టడమే శాపమా ఈ భూమ్మీద" అని ఆలోచించసాగారు. మరెప్పుడూ అలాంటి సంఘటన జరుగొద్దని మనసులో కోరుకున్నారు.

- కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి
ఫోన్ : 9441561655

# అసమాన నృత్య కళాకారిణి మృణాళిని

## జనవరి 21... మృణాళిని సారాభాయ్ వర్ధంతి

ప్రముఖ నృత్య కళాకారిణి, పద్మ భూషణ్ పురస్కార గ్రహీత మృణా ళినీ సారాభాయ్ పేరు శాస్త్రీయ నృత్య రంగంలో ఎరుగని వారు అరుదు. శాంతినికేతన్లో గురు రవీంద్రనాథ్ ఠాగూర్ దగ్గర విద్యా భ్యాసం చేసిన మృణాళిని భరత నాట్యం, మోహినీ యాట్టం, కథాకళి నాట్య రీతులలో శిక్షణ పొందారు. నాట్యకారిణిగానే కాదు, కవయిత్రిగా, రచయితగా, నృత్య దర్శకురాలిగా ఆమె ఖ్యాతి పొందారు.

మృణాళినికి భరతనాట్యం పంచ ప్రాణం. నాట్యమే సర్వస్వం. నాట్యం కోసం జీవితంలో అసలు పెళ్లే చేసుకో కూడదని అను కున్నారు. ఆమె కుటుంబానికి సన్నిహితులైన పరమాణు శాస్త్ర వేత్త హోమీ జహంగీర్ భాభానే... మరో శాస్త్రవేత్త విక్రమ్ సారా భాయ్‌ని మృణాళినికి



పరిచయం చేశారు. విక్రమ్ ఆమెను కలిసిన తర్వాత ఆమె కూడా మారారు. తర్వాత... మృణాళిని విక్రమ్ పెళ్లి చేసుకున్నారు.

మృణాళిని సారాభాయ్ (1918 మే 11 - 2016 జనవరి 21) భార తీయ సాంప్రదాయ నృత్య కళా కారిణి, నృత్య దర్శకురాలు, నృత్య గురువు. ఆమె "దర్పణ అకాడమీ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్"కు వ్యవ స్థాపకురాలు. అహ్మదాబాదు లోని ఈ సంస్థలో నృత్య రీతులు, నాట కాలు, సంగీతం, తోలుబొమ్మ పాటలపై శిక్షణ ఇవ్వడం జరుగు తుంది. ఆమె 18,000 మంది శిష్యులకు భరత నాట్యం, కథాకళి లలో శిక్షణ ఇవ్వడం సామాన్యమైన విషయం కాదు.

మృణాళిని కేరళలోని మాజీ పార్లమెంట్ సభ్యులు, సామాజిక కార్యకర్త అయిన అమ్ము స్వామి నాథన్ కుమార్తె. ఆమె బాల్యం స్విడ్జర్లాండ్‌లో గడిచింది. ఆమె "డాల్‌క్రోజ్" పాఠశాలలో తొలి పాఠాలుగా పశ్చిమాది నృత్య భంగిమలను నేర్చుకున్నారు...ఆమె శాంతి నికేతన్‌లో రవీంద్ర నాథ్ ఠాగూర్ మార్గదర్శకత్వంలో విద్యా భ్యాసం చేశారు. అక్కడ జీవిత యదార్థాలను గ్రహించే అవకాశాలు కలిగాయి. తర్వాత ఆమె కొంత కాలం అమెరికా సంయుక్త రాష్ట్రా లకు వెళ్ళి... అమెరికన్ అకాడమీ ఆఫ్ ఫ్రెంచ్ ఆర్చివ్స్ ఇంటర్నేషన లాలిస్ డి లా డాన్సె నుండి డిప్లొమా,డ్రామాటిక్ ఆర్ట్స్ లో చేరారు. తర్వాత భారత దేశానికి వచ్చి ఆమె దక్షిణాది సాంప్రదాయక నృత్యం అయిన భరత నాట్యాన్ని "మీనాక్షి సుందరంపిళ్ళై" ద్వారా, కథాకళి నృత్యాన్ని "తకఝి కుంచు కురూప్" ద్వారా శిక్షణ పొందారు.

మృణాళిని 1948లో దర్పణ అనే సంస్థను స్థాపించారు. ఒక సంవత్స రం తరువాత పారిస్‌లో "థియేటర్ నేషనల్ డి చైల్లోట్"లో ప్రదర్శన ఇచ్చారు.

మృణాళిని సుమారు మూడు వందలకు పైగా నాటకాలకు దర్శ కత్వం వహించారు. ఆమె అనేక నవలలు, కవితలు, నాట కాలు, కథలు పిల్లల కోసం రచిం చారు. ఆమె గుజరాత్ రాష్ట్ర హాండీక్రాఫ్ట్ అండ్ హాండ్ లూం డెవలప్ మెంట్ సంస్థకు చైర్‌పర్సన్ గా, గాంధీ ఆశయాల ప్రోత్సాహం కోసం యేర్పడిన, సర్వోదయ ఇంటర్నేషనల్ ట్రస్ట్ కు ఆమె ఒక ట్రస్టీగా కూడా ఉన్నారు.

మృణాళిని సారాభాయ్ 1965లో పద్మశ్రీ, 1992లో భారతదేశ విశిష్ట పురస్కారం పద్మభూషణ అవార్డు ను అందు కున్నారు. 1997 లో యు.కె లోని న్యూయాచ్ కు చెందిన అంగిలియా విశ్వ విద్యాలయం ఆమెకు గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. ఫ్రెంచ్ ఆర్చివ్స్ ఇంటర్నేష నలాలిస్ డిలా డాన్సె నుండి డిప్లొమా, మెడల్ అందుకున్న మొదటి వ్యక్తిగా చరిత్రలో నిలిచారు. 1990 లో పారిస్ లోని ఇంటర్నేషనల్ డాన్స్ కౌన్సిల్‌లో ఎగ్జిక్యూటివ్ కమిటీలో నామినేట్ చేయ బడ్డారు. 1994 లో న్యూఢిల్లీలో సంగీత నాటక అకాడమీ పురస్కారాన్ని అందుకున్నారు. మెక్సికో ప్రభుత్వం నుండి బంగారు పతకాన్ని పొందారు. సాంప్రదాయిక నృత్య రంగంలో "మృణాళినీ సారాభాయ్ అవార్డ్ ఫర్ క్లాసికల్ ఎక్సలెన్స్" అవార్డును ప్రకటించింది. 2013లో కేరళ ప్రభుత్వ వార్షిక పురస్కారమైన నిషాగంధి పురస్కారానికి ఆమె మొదటి గ్రహీత.

మృణాళిని కుటుంబీకులు పేరు మోసిన వారు కావడం విశేషం.

ఆమె తండ్రి డా.స్వామినాథన్ మద్రాసు హైకోర్టులో పేరు పొందిన బారిష్టరు. మద్రాసు లా కాలేజీలో ప్రిన్సిపాల్‌గా పని చేశారు. అమె తల్లి అమ్ము స్వామినాథన్ ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు. మాజీ ఎం.పీ. మృణాళిని సోదరి డా. లక్ష్మి సెహగల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్ లోని "రాణి ఆఫ్ ఝాన్సి రెజిమెంట్" విభాగానికి కమాండర్ గా ఉండేది. ఆమె సోదరుడు "గోవింద స్వామినాథన్" మద్రాసు హైకోర్టులో పేరుమోసిన న్యాయవాది. ఆయన మద్రాసు రాష్ట్ర (తమిళనాడు) కు అటార్నీ జనరల్ బాధ్యతలు కూడా నిర్వహించారు.మృణాళిని భర్త భారతీయ భౌతిక శాస్త్రవేత్త విక్రం సారాభాయ్ కాగా, భారతీయ అంతరిక్ష కార్యక్రమ పిత విక్రం సారాభాయ్ తన భార్యకు తన కెరీర్‌ను పెంపొందించు కునేం దుకు సంపూర్ణ స్వాతంత్ర్యం ఇచ్చారు. వారికి ఒక కుమా రుడు కార్తికేయ సారాభాయ్, ఒక కుమార్తె మల్లికా సారా భాయ్ ఉన్నారు. కుమార్తె మల్లిక కూడా నృత్య కళాకారిణియే. మృణాళిని అహ్మదాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2016, జనవరి 21న మరణించారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# కెసిఆర్ నాయకత్వంలో దేవాలయాలకు పూర్వ వైభవం

- సర్వాంగ సుందరంగా పాలకుర్తి, బమ్మెర, వల్మీడి కారిడార్
- పాలకుర్తి కవులు, కళాకారులు, చరిత్రకారులకు పుట్టినిల్లు
- ఆదికవి సోమన, సహజ కవి బమ్మెర పోతన, రామాయణ కవి వాల్మీకిల నిలయం
- పాలకుర్తి శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి దేవస్థాన నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి, జనవరి 20**: సిఎం కెసిఆర్ నాయకత్వంలోనే దేవాలయాలకు పూర్వ వైభవం వచ్చింది. గతంలో అత్యంత నిర్లక్ష్యానికి గురైన మన దేవాలయాలు, మన కవులు, కళాకారులకు తెలంగాణ వచ్చాకే... తగిన గౌరవం, గుర్తింపు దక్కింది. కనీవినీ ఎరుగని రీతిలో దేవాలయాల అభివృద్ధి జరుగుతున్నది. రాష్ట్రంలో ఒక్క యాదాద్రి మాత్రమే కాదు. వేములవాడ, పాలకుర్తి, భద్రకాళి, ఐలోని, కొమురవెల్లి, సన్నూరు, నాంచారి మదూరు, ఇలా అతి పురాతన, కాకతీయ కాలం నాటి దేవాల యాల పునరుద్ధరణ, జీర్ణోద్ధరణ జరుగుతున్నది. ధూప దీప నైవేద్యాలకు నోచని చిన్న చిన్న గుడులు, గోపురాలు కూడా ఇవ్వాళ కళకళలాడు తున్నాయి. భక్తులరాకతో కిటకిటలాడుతున్నాయి. అని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు అన్నారు. పాలకుర్తి శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి దేవస్థాన నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్‌గా వెనక దాసుల రామచంద్రయ్య శర్మ, ధర్మకర్తలుగా కే.నరసింహారెడ్డి, చాలువాది సత్యనారాయణ, బజ్జూరి వేణుగోపాల్, కోటగిరి కుమారస్వామి, తీగల సత్తయ్య, కర్నె రమేష్, కలుసాని ఉప్పల్ రెడ్డి, దుబ్బాక భాస్కర్ రెడ్డి, ధారావత్యా కూబ్ నాయక్, దొపాటి నరసయ్య, చిదురాల సంధ్యారాణి, చిక్కుడు రాములు పదవీ ప్రమాణం చేశారు. అంతకు ముందు మంత్రి ఎర్రబెల్లి శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి వారిని దర్శించుకున్నారు. అర్చకులు మంత్రికి పూర్ణ కుంభ స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, పాలకుర్తి దేవస్థాన నూతన కమిటీ చైర్మెన్ గా ఈ రోజు ప్రమాణ స్వీకారం చేసిన వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ గారికి, ధర్మకర్తలకు శుభాకాంక్షలు! తెలిపారు. సిఎం కెసిఆర్ గారి ఆశీస్సులతో, పాలకుర్తి, బమ్మెర, వల్మీడి కారిడార్ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నాం. ఈ మూడు దేవాలయాల పేరున రూ.62.50 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగు తున్నాయి. అని అన్నారు. పాలకుర్తి గుడి, దేవుళ్ళు అంటే బాగా పాటి. స్వయంగా వెలసిన దేవుళ్ళు. శివ, కేశవులు వేర్వేరుగా ఒకే చోట వెలసిన గుడి దేశంలో ఎక్కడా లేదు. భక్తి, నిష్ఠ తో గుడికి రాక పోతే, ఇక్కడ తేనెటీగలు కుడుతాయి. దేవుడిని చూడాలంటే వంగి పోయేది. పాలకుర్తి గొప్ప క్షేత్రం... ఇది చారిత్రాత్మకం, మహిమాన్వితం అని మంత్రి అన్నారు. ఇక్కడ ఆది కవి సోమనాథుడు పుట్టాడు. పక్కనే బమ్మెర లో పోతన పుట్టాడు. రామాయణం రాసిన వాల్మీకి, పక్కనే వల్మీడి లో కొంతకాలం ఉండి మునుల గుట్టల తపస్సు చేశాడట. పాలకుర్తి కవులు, కళాకారులకు పుట్టినిల్లు. తొలి తెలుగు ఆది కవి పాల్కురికి సోమనాథుడు మన వాడు కావడం మన అదృష్టం. ఆయన నడిచిన ఈ నేలలో మనమంతా జన్మించడం మన పూర్వజన్మ సుకృతం. ప్రత్యేకించిన పాలకుర్తి నియోజకవర్గంకి చెందిన వాడు కావడం నాకు గర్వకారణం. తెలుగు కవిత్వంలో ఇంత గొప్ప కవులు, పండితులు ఇక్కడి వారే కావడం ఈ నేల చేసుకున్న పుణ్యం. అని మంత్రి అన్నారు.

### అధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా పాలకుర్తి

ప్రపంచ తెలుగు మహాసభలు హైదరాబాద్‌లో జరిగిన సమ యంలో ఆ ప్రాంగణానికి పాల్కురికి సోమనాథుడు పేరు పెట్టి గౌరవించుకున్నం. సిఎం కెసిఆర్ గారు, ఈ ప్రాంతాన్ని పాలకుర్తి - బమ్మెర - వల్మిడి కారిడార్ గా సిఎం కెసిఆర్ అభివృద్ధి చేస్తున్నరు. ఇన్నేండ్ల పాలనలో జరగని అభివృద్ధి సీఎం కెసిఆర్ గారి దయ వల్ల ఇవ్వాళ గుడి చాలా అభివృద్ధి చెందింది.

# గల్లంతైన ముగ్గురి మృతదేహాల గుర్తింపు

## వారంతా బీహార్ కార్మికులే, కాలి బూడియిన శరీరాలు

## ఫోరెన్సిక్ ఆధారంగా గుర్తించాలన్న అధికారులు

హైదరాబాద్,జనవరి20: సికింద్రాబాద్ డెక్కన్ మాల్‌లో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో ముగ్గురు చనిపోయారు. వీరి మృతదేహాలను అధికా రులు స్వాధీనం చేసుకున్నారు. ఇవి గుర్తుపట్టలేని విధంగా కాలిపోయి బూడిద అయినట్లు తెలుస్తోంది. ఎముకలు, టీత్ పరీక్ష ద్వారానే ఈ బాడీస్‌ను గుర్తించే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు. గురువారం అగ్నిప్రమాదం సంభవించినప్పుడు లోపల చిక్కుకున్న నలుగురిని సిబ్బంది కాపాడారు. అయితే వసీం, జునైద్, జహీర్ అనే ముగ్గురు మాత్రం షెట్టర్లు మూసేందుకు మంటల్లోనే లోపలికి వెళ్లారు. రాత్రి వరకు వాళ్ల ఆచూకీ తెలియరాలేదు. దీంతో శుక్రవారం ఉదయం మళ్లీ అగ్నిమాపక సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలోనే ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. అయితే ఇవి వారివేనా కాదా అని నిర్ధారించాల్సి ఉంది. మరోవైపు ఘటనా స్థలంలోనే గల్లంతైన యువకుల ఫోన్ సిగల్స్ చూపిస్తున్నాయని అధికారులు తెలిపారు. రామ్‌గోపాల్ పేటలోని డెక్కన్ నైట్‌వేర్ స్పోర్ట్స్ షోరూంలో గురువారం ఉదయం 11 గంటలకు అగ్ని ప్రమాదం సంభవించిన సంగతి విదితమే. అప్పటి నుండి మంటలను అదుపు చేయడానికి సిబ్బంది శ్రమిస్తూనే ఉన్నారు. ఘటన స్థలంలో 30 ÷రిరజన్లతో మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తుం డగా, ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయి. సెల్లార్ నుంచి ఇంకా మంటలు ఎగిసిపడుతూనే ఉన్నాయి. షాపింగ్ మాల్ పక్కన ఉన్న మరో బిల్డింగ్‌కు కూడా మంటలు అంటుకున్నాయి. అయితే సికింద్రాబాద్ డెక్కన్ మాల్ అగ్ని ప్రమాదంలో గల్లంతైన ముగ్గురి ఆచూకీ ఇంకా దొరకలేదు. స్టోర్స్ లో పనిచేస్తున్న వసీం, జునైద్, జహీర్ ఏమైపోయారన్నది ఎవరికీ అంతుచిక్కడం లేదు. బీహార్ కు చెందిన ఆ ముగ్గురు ఏడాదిగా స్టోర్స్ లో పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. అగ్ని ప్రమాదం నుంచి బయటపడ్డ నలుగురు వసీం, జునైద్, జహీర్ లోపలే ఉన్నట్లు చెప్పడంతో వారిని రక్షించేందుకు రెస్క్యూ టీం అన్ని ప్రయత్నాలు చేసింది. అయినా ఫలితం లేకుండా పోయింది. మరోవైపు ముగ్గురు కూలీల కుటుంబసభ్యుల నుంచి అధికారులపై ఒత్తిడి పెరుగు తోంది. పోలీసులు ఫోన్ సిగ్నల్ ఆధారంగా వారిని ట్రేస్ చేసే ప్రయత్నం చేయగా మొబైల్ సిగ్నల్స్ ఆ ఏరియాలోనే గుర్తించారు.



## 40 క్వింటల్‌ల రేషన్ బియ్యం పట్టివేత.. ఇద్దరిపై కేసు నమోదు

**కోరుట్ల జనవరి 20 (ప్రజా మంటలు):** కోరుట్ల పట్టణంలో కల్లూర్ రోడ్ దగ్గర అక్రమంగా వాహనంలో తరలిస్తున్న 40 క్వింటాల్‌ల రేషన్ బియ్యంను పట్టుకున్నట్లు కోరుట్ల ఎస్‌ఐ సతీష్కుమార్ తెలిపారు. శుక్రవారం 40 క్వింటాల్‌ల పిడిఎస్ బియ్యంను వాహనంలో తరలిస్తుండగా, బియ్యంను స్వాధీనం చేసుకొని, పేర్ల వెంకట స్వామి, డ్రైవర్ రమేష్ అనే ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ప్రేమ పేరుతో మోసగించిన నిందితుని అరెస్ట్

**వరంగల్, జనవరి 20 (ప్రజా మంటలు):** ఏనుమముల పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రేమ పేరుతో మైనర్ బాలికపై హత్యాచారం చేసిన ఘటనలో నిందితున్ని పోలీసులు అరెస్ట్ చేశారు. బాలాజీ నగర్ కి చెందిన శీలపాక




బన్నీ ప్రేమ పేరుతో మైనర్ బాలికను కిడ్నాప్ చేసి బాల్యవివాహం చేసుకోగా, బాలిక తల్లిదండ్రుల పిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసినట్టు మామునూరు ఏసీపీ వి.నరేష్ తెలిపారు. కేసు పరిష్కారంలో ఏనుమముల సిఐ చేరాలు, ఎస్ఐ శ్రీకాంత్, కాని స్టేబుళ్లు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం ఐటీడీఏలో లంచాల కలకలం

**వరంగల్ జనవరి 20 (ప్రజా మంటలు):** ఏటూరునాగారంలోని ఐటీడీఏ ఏఈ, డీఈలు ఏసీబీ వలకు చిక్కారు. ఏఈగా విధులు నిర్వర్తిస్తున్న హబిద్‌ఖాన్, డీఈగా విధులు నిర్వర్తిస్తున్న నవీన్‌కుమార్‌లు రూ.50వేల లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబట్టారు. ఈ ఘటన శుక్రవారం సాయంత్రం సమయంలో ఐటీడీఏ కార్యాలయంలో చోటుచేసుకుంది. మేడారం ఆలయ కాంట్రాక్టు పనులు చేసిన వారికి చెల్లించాల్సిన రూ.16 లక్షల చెక్కు విడుదల చేయడానికి ఏఈ, డీఈలు రూ.50వేల లంచం డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి అవినీతి అధికారుల భరతం పట్టారు. ఈ ఘటనతో ఒక్కసారిగా ఐటీడీఏలో కలకలం రేగింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రెండు కార్లు ఢీ.. కారు బానెట్ పైనే అతడిని కిలోమీటర్ దూరం తీసుకెళ్లిన మహిళ

### వైరల్ అవుతున్న వీడియో-మహిళపై కేసు నమోదు

**బెంగళూరు జనవరి 20 (ప్రజా మంటలు):** కర్ణాటకకు చెందిన ఓ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. బెంగళూరులోని జ్ఞాన భారతి నగర్‌లో రెండు కార్లు ఢీకొన్నాయి. దీంతో ఒక కారులో నుంచి వ్యక్తి కిందికి దిగి తన కారును ఢీకొన్న కారును ఆపాలని కోరాడు. కానీ, ఆ కారు నడుపుతున్న మహిళ తన వాహనాన్ని ఆపలేదు. అలాగే ముందుకు



తీసుకెళ్లింది. ప్రాణ రక్షణ కోసం ఆ కారు బానెట్ మీదికి ఆ వ్యక్తి దూకాడు. అయినా ఆ మహిళ కారును ఆపలేదు. కారు బానెట్ పైనే అతడు ఉండగా ఆమె తన వాహనాన్ని ఒక కిలోమీటర్ దూరం వరకు తీసుకెళ్లింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. పోలీసుల వివరాల ప్రకారం, జ్ఞాన భారతి నగర్ ఏరియాలో రెండు కారులు ఒకటి టాటా నిక్సన్, మరొకటి మారుతీ స్విఫ్ట్ కారు ఢీకొన్నాయి. టాటా నిక్సన్ కారును ప్రియాంక అనే మహిళ నడిపింది. పోలీసులు గుర్తించినట్టుగా దర్శన్ అనే వ్యక్తి స్విఫ్ట్ కారును నడిపారు. ప్రియాంక కారే దర్శన్ కారును ఢీకొన్నట్టు ట్రాఫిక్ వెస్ట్ డీసీపీ తెలిపారు. దీంతో కారు నుంచి బయటకు వచ్చిన దర్శన్ కారును ఆపాల్సిందిగా ప్రియాంకను కోరాడు. కానీ, ఆమె వల్గర్‌గా సంజ్ఞ చేస్తూ ముందుకే కదిలింది. అక్కడి నుంచి తప్పించుకుపోయేలా ప్రియాంక డ్రైవ్ చేసింది. కానీ, దర్శన్ ఆమెను అడ్డుకునే ప్రయత్నం చేశాడు. ఆమె కారును ఆపాడు. కానీ, ఆమె కారు నుంచి బయటకు దిగడానికి నిరాకరించింది. అలాగే ముందుకు పోనిచ్చింది. దీంతో మరో దారి లేక ప్రాణాలు కాపాడుకోవడానికి దర్శన్ ఆమె కారు బానెట్ పైకి దూకాడు.

అయినా.. ఆమె తన కారును ఆపలేదు. ముందుకే తీసుకెళ్లింది. దీంతో కారు బానెట్ పై దర్శన్ పట్టులేకుండా వేలాడుతూ ఉన్నాడు. అతడిని అలాగే ఆమె సుమారు ఒక కిలోమీటర్ మేరకు తీసుకెళ్లింది.ప్రియాంక తన కారును ఆపిన తర్వాత దర్శన్, అతడి ఫ్రెండ్స్ ఆమె కారు పై దాడి చేశారు. ఆమె కారులోని కొన్ని భాగాలు దెబ్బతిన్నాయి. ఇరువురూ ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నట్టు డీసీపీ తెలిపారు. హత్యా ప్రయత్నం కింద ప్రియాంక పై ఎఫ్ఐఆర్ నమోదు కాగా, మహిళతో అనుచితంగా వ్యవహరించారని దర్శన్, ఆయన మిత్రులపై కేసు నమోదైంది. ఈ వీడియో ఇంటర్నెట్‌లో దుమారం రేపింది.?

## వీడియోకాన్ ధూత్‌కు మధ్యంతర బెయిల్

**ముంబయి,జనవరి20(ప్రజామంటలు):** వీడియో కాన్ గ్రూప్ వ్యవస్థాపకుడు వేణుగోపాల్ ధూత్‌కు బాంబే హైకోర్టు శుక్రవారం మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అతని అరెస్ట్ చేసేందుకు సిబిఐ పేర్కొన్న కారణం చాలా సాధారణమైనదని న్యాయమూర్తులు రేవతి మోహితే, పి.కె. చవాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. దరాప్తు సంస్థలు తమ ఇష్టానుసారం నిందితులను అరెస్ట్ చేయలేరని పేర్కొంది. రిమాండ్ దరఖాస్తుతో పాటు కేసు డైరీని పరిశీలించేందుకు ఎలాంటి తీవ్రమైన ప్రయత్నాలు చేయలేదని పేర్కొంది. ఐసిఐసిఐ బ్యాంక్ లోన్ మోసం కేసులో గతేడాది డిసెంబర్ 6న సిబిఐ అదుపులోకి తీసుకుంది. ప్రస్తుతం జ్యూడీషియల్ కస్టడీలో ఉన్నాడు.

# పెన్షన్ ఒక సామాజిక బాధ్యత

ఎండి నిజామోద్దీన్,
సీనియర్ పాత్రికేయులు



పత్రికలు పెట్టుబడిదారుల విషపుత్రికలు అని శ్రీశ్రీ ఏనాడో చెప్పారు. పెట్టుబడిదారులకు పాదుకలల్లే తయారైన పాలకులకు నేడు పత్రికలు వందిమాగధులై వంత పాడుతున్నాయి. పాత పెన్షన్ విధానాన్ని ఒక "విషపూరితమైన విధానం" (ఓల్డ్ పెన్షన్ ఈస్ ఏ ఓల్డ్ 'పాయిజన్') అంటూ ఒక ఆంగ్ల పత్రిక భోగి పండుగ రోజు ఎడిటోరియల్‌ని ప్రచురించింది. అంతే కాకుండా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడానికి ప్రయత్నిస్తున్న కొన్ని రాష్ట్రాలను,ఈ అంశంలో తీర్పునిచ్చిన ఢిల్లీ హైకోర్టును కూడా తప్పుపడుతూ అలాంటి ప్రయత్నాలను పూర్తిగా మానుకోవాలంటూ,కొత్త పెన్షన్ విధానానికే కట్టుబడి ఉండాలంటూ ఓ ఆజ్ఞాపన లాంటి సూచన చేసింది.

ఇది ఎడిటోరియల్‌గా వచ్చింది కాబట్టి పత్రిక యాజమాన్యం యొక్క అభిప్రాయంగా మాత్రమే చూడటానికి వీలు లేదు.దీని వెనుక నూతన పెన్షన్ విధాన రూపకర్తల,ప్రభుత్వ పెద్దల హస్తం లేదని కొట్టి పారేయలేం.సదరు పత్రిక కథనం పాత పెన్షన్ విధానం వలన ప్రభుత్వ ఖజానాపై భారం పడుతుందని,అందుచేత దానిని విరమించుకుని నూతన పెన్షన్ విధానానికి కట్టుబడాలని తెలిపింది. అయితే ప్రభుత్వ ఖజానాకు పన్నులను వసూలు చేసి అనేక మొత్తాలను సేకరిస్తున్నది ఉద్యోగులేనన్న వాస్తవాన్ని మాత్రం మరుగున పడేసింది.

"ప్రభుత్వంలోనూ,ప్రభుత్వేతర రంగాల్లోనూ పనిచేస్తున్న ఉద్యోగులు ఎవరు కూడా వేరే ఏ రకమైన ఉపాధిని చేపట్టరాదు" అన్న నిబంధన నియామక పత్రాలలోనే ఉంటుంది. అనగా ఉద్యోగులందరూ తమకు కేటాయించిన పనికి మాత్రమే పరిమితం కావాలి.అలాంటి కట్టుబాటును అమలు జేసిన చోట భవిష్యత్ బాధ్యత ఎవరిది? ఇప్పుడు వృద్ధాప్య సమయంలో ఉద్యోగులకు యాజమాన్యాలు లేదా ప్రభుత్వాలు కనీసం అన్నం పెట్టడానికి కూడా సిద్ధంగా లేవు.

ఇది ఎంతటి దారుణం? జీవిత కాలమంతా కష్టపడి పనిచేసి ప్రభుత్వానికి విధేయత చూపిన ఉద్యోగుల పట్ల,వారి భవిష్యత్తు పట్ల ఇంతటి ఘోరమైన వైఖరిని ప్రదర్శిస్తూ పెన్షన్ను 'పాయిజన్'గా వ్యక్తికరించిన వారిది ఒక విషపూరిత భావజాలంగా భావించాల్సిందే. 2004 తర్వాత నియమితులై రిటైర్ అవుతున్న వారికి వందల్లో మాత్రమే నూతన పెన్షన్ అందుతున్న సంగతి సదరు పత్రికకు తెలియదని భావించలేం. కేంద్ర ప్రభుత్వం కూడా పూర్తి అవగాహనతో,ఉద్దే శపూర్వ కంగానే పత్రికలను ఇలాంటి రాతలకై పుర మాయిస్తున్నది.

పరిపాలన అంటే లాభాపేక్ష కోసం పెట్టుబడిదారులకు వెసులుబాట్లు కల్పించే యంత్రాంగమా? లేదా విశాల ప్రజానీకానికి ఉపయోగపడే సంక్షేమ విధానమా? ఉద్యోగులను వారి యుక్త వయసులో ఉపయోగించుకొని వృద్ధాప్యంలో వదిలి వేయడం ఏమాత్రం సమంజసం కాదు. అమలవుతున్న నూతన పెన్షన్ విధానానికి సమకూరుతున్న మొత్తం కూడా స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులుగా పెట్టి ఉద్యోగి పదవీ విరమణ పొందిన రోజు ఎంతైతే అందుబాటులో ఉందో దానిని మాత్రమే పెన్షన్‌గా పొందేలా స్టాక్ మార్కెట్ దయాదాక్షిన్యానికి వదిలేశారు. అంటే ఏ మాత్రం ఈ విధానంపై ప్రభుత్వానికి కంట్రోల్ లేదన్నమాట.

పెట్టుబడిదారుల లాభాలపై పరిమితులు లేవు,వారు ఎగ్గొడుతున్న పన్నులపై నియంత్రణ లేదు,రాజకీయ అవసరాల కోసం పరిపాలనలో జరుగుతున్న తప్పిదాలపై విచారణ లేదు.కానీ శ్రమకోర్చి,జీవిత కాలాన్ని వెచ్చించిన ఉద్యోగుల భవిష్యత్తుపై మాత్రం కక్ష సాధింపు పరిపాటిగా మారింది.

పెన్షన్ ఫండ్‌ను,ప్రావిడెంట్ ఫండ్‌ను,ఇతర పొదుపులన్నింటినీ స్టాక్ మార్కెట్‌కి మళ్ళించి కావలసిన మేర స్పెక్యులేషన్ జరిపి మిగిలిన మొత్తాలను సదరు ప్రజల మొహాలపై జల్లే విషపూరిత విధానాన్ని తప్పుబట్టకుండా. సమాజ నిర్మాణానికి పునాదులేసిన వారిని సజీవంగా పూడ్చిపెట్టే ఆలోచనలకు పత్రికలు వంతపాడటం అవివేకం.ప్రపంచంలోని అనేక దేశాలతో పోల్చితే వృద్ధాప్య పథకాల అమలులో భారత్ ఎంతో వెనకబడి ఉన్నది.

చిన్న పిల్లలు, వృద్ధుల సంక్షేమం రాజ్యం కాక మరెవ్వరు చూస్తారు? కోవిడ్ మహమ్మారికి బలైన వారిలో అనేకులు వృద్ధులే ఉండటానికి కారణం వారికి సరైన ఆదాయ వనరు లేకపోవడమే! గుత్త పెట్టుబడిదారులు ఒక చేతితో రాజకీయాన్ని,మరో చేతితో వార్తా మాధ్యమాలను పూర్తిగా నియంత్రిస్తున్నారు. అందుచేత పెట్టుబడిదారులకు ఉపయోగపడే రాజకీయ విధానాలను మాత్రమే ప్రజలకు చేరవేసేందుకు దాదాపు అన్ని మాధ్యమాలు పని చేస్తున్నాయి.

ఇలాంటి పోకడలను వ్యతిరేకించే వారు ఎవరైనా ఎన్‌డీటీవీ రూపంలో ఉంటే వాటిని మొత్తానికి మొత్తంగా బలవంతంగానైనా కొనేస్తారన్న వాస్తవం ఈ మధ్యనే బయటపడింది. కేవలం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నడుస్తున్న కొన్ని మాధ్యమాలు తప్ప,ఉద్యోగుల కార్మికుల కర్షకులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎత్తిచూ మాధ్యమాలే లేకుండా పోయాయి.టైమ్స్ ఆఫ్ ఇండియా కథనం ప్రజలలో చీలిక తెచ్చి,ఉద్యోగులపై సామాన్యులను ఉసిగొలిపేలా ఉన్నది.

అందుకే సామూహిక అంగీకారానికై (కామన్ కన్సెన్సస్) ప్రయత్నించాలని కూడా సదరు పత్రిక సంపాదకీయం సూచించింది.అనగా మెజారిటీ అభిప్రాయాన్ని కూడగట్టాలని చెప్పకనే చెప్పింది. అయితే ఈ ప్రతిపాదన ఇంతటికే పరిమితవదు. భవిష్యత్తులో పర్మనెంట్ ఉపాధి కల్పనపై కూడా ఇలాంటి వాదనే వినిపిస్తుంది.అగ్నిపథ్ పేర అగ్ని వీరులను నాలుగేండ్ల కోసం సైన్యంలోకి నియమించింది కూడా పెన్షన్‌తో పాటు ప్రావిడెంట్ ఫండ్‌ను కూడా ఎగవేసేందుకే!

యువ రక్తాన్ని దేశ సరిహద్దుల్లో ముళ్ళ కంచెల వద్ద శత్రువుకు ఎదురు నిలిపి,వారి భవిష్యత్తును మాత్రం గాలికొదిలేయడం తలదించుకునే అంశం.కానీ ఈ వాస్తవాలను సాధారణ ప్రజానీకం గమనించే స్థితిలో లేకుండా మతం అనే మత్తు మందు ద్వారా మత ఏకీకరణను ఒక ఆయుధంగా వాడుతున్నారు. సామాజిక సమస్యలపైకి ప్రజల దృష్టిని పోనివ్వకుండా తమ అధికార పీఠాన్ని సుస్థిర పరచుకునేందుకు పన్నాగాలు పన్నుతున్నారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర రంగాల్లో పని చేస్తున్న ఉద్యోగులు కూడా అధికార పార్టీ విషపూరిత మత కౌగిలిలో ఇరుక్కున్నారు.

మనిషిని ఒక వస్తువుగా 'ఉపయోగించి వదిలేసే' (యూజ్ అండ్ త్రో) సంస్కృతి మరింత పెరిగి పోతున్నది.అందుచేతనే ప్రభుత్వాలందించే సంక్షేమ పథకాలపై కోర్టులతో సహా సామాన్యులు సైతం పెదవి విరుస్తుంటారు. ఇది పూర్తిగా అవగాహనా లోపం.వ్యవస్థ అభివృద్ధికి కారకులైన వారి సంక్షేమం సామాజిక బాధ్యత.అందుకే 'పెన్షన్ ఒక వాయిదా వేయబడిన వేతనం'గా అభివర్ణింపబడుతుంది.






# హామీ నిలబెట్టుకున్నవు - శభాష్ సంజయ్ అన్న



### జగిత్యాల బారాస పార్టీ నాయకులు


**జగిత్యాల 20 జనవరి (ప్రజామంటలు):** శుక్రవారం మున్సిపల్ ఛైర్పర్సన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్ అధ్యక్షతన అత్యవసరంగా ఏర్పాటైన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో జగిత్యాల మాస్టర్ ప్లాన్ ముసాయిదా రద్దు చేస్తున్నట్లు తీర్మానించారు.

ఈ కార్యక్రమము కు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని ఏకగ్రీవ తీర్మానం అవ్వడంలో పెద్దన్న పాత్ర పోషించాడు. గత 15 రోజులుగా నిరవధికంగా జగిత్యాల మాస్టర్ ప్లాన్ ముసాయిదా పై జరుగుతున్న ఆందోళనల్లో చివరికి గెలిచింది ప్రభావిత విలీన గ్రామ ప్రజలు కానీ గెలిపించిన నాయకుడు మాత్రము మన ఎమ్మెల్యే సంజయ్ అన్న అంటూ ప్రశంశల జల్లులు కురిపిస్తున్న పట్టణ స్థాయి బారాస పార్టీ నాయకులు.

మాస్టర్ ప్లాన్ ముసాయిదా రిలీజ్ చేసినప్పటి రోజు నుండి ప్రతీ వర్గం అందునా ముఖ్యంగా రైతులు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు.

కానీ ఎమ్మెల్యే సంజయ్ అన్న ఎప్పటికప్పుడు ప్రతీ సందర్భంలో ఆ వ్యతిరేకతలకు ధీటుగా ప్రజా పక్షానికి భరోసా కల్పిస్తూ ఉన్నాడు.

కానీ అవకాశం కోసం ఎదురుచూస్తున్న ప్రతిపక్షం ప్రజలలో అనవసరపు భయాందోళనలను పెంచుతూ వాళ్ళను ఎగదోస్తు రోడ్లకు ఈడ్చారు. జిల్లా వ్యాప్తంగా అష్ట దిగ్బంధనం, సకల జనుల సమ్మె లాంటి కార్యక్రమాలు బలవంతంగా చేయించారు.



ఇలా జరుగుతున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అధికార పార్టీ కార్యకర్తలలో కూడా తీవ్ర ఆందోళనలు తలెత్తాయి.

కానీ ఈ విషయం పైనే మొదటి నుండి చిత్తశుద్ధితో సంజయ్ అన్న ప్రజలకు భరోసా కల్పిస్తూ నేను రాజకీయాలు చేయడానికి కాదు ప్రజా సేవ మాత్రమే లక్ష్యంగా ప్రత్యక్ష రాజకీయాలకు వచ్చాను. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు చెందిన సెంటు భూమి కూడా అన్యాయంగా పోదని హామీ ఇస్తున్నాను.

తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని, బీఆర్ఎస్ సర్కారు రైతులకు అన్యాయం చేయదని స్పష్టం చేశారు.

రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు.

కాగా ఎప్పటికప్పుడు నిరసనలు, వ్యతిరేకతను రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్ తో అధిష్టానం దృష్టికి తీసుకువెలుతూ సమస్య పట్ల పూర్తి స్థాయి వివరణ ఇస్తూ ఎట్టకేలకు ముసాయిదా రద్దు పరచడంలో సఫలీకృతులయ్యారు.

ఈ మాస్టర్ ప్లాన్ ముసాయిదా రద్దు వల్ల ఇటు ప్రభావిత విలీన గ్రామ ప్రజలలో, పార్టీ శ్రేణులలో ఎంతో ఆనందాన్ని నింపిన వాడు అయ్యాడు. అలాగే అవకాశవాద ప్రతిపక్షానికి చెంపపెట్టు గా మారింది అంటూ హామీ నిలబెట్టుకున్నవు - శబాష్ సంజయ్ అన్న మీకు ఇవే సెల్యూట్ అని జగిత్యాల బారాసా శ్రేణులు, అభిమానులు అంటున్నారు.

## నాటు సారాయి విక్రయదారునికి సంవత్సరం జైలు శిక్ష

**మెటుపల్లి జనవరి 20 (ప్రజామంటలు):** మెటుపల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని కథలాపూర్ మండలం ఇప్పపల్లి తాండాకు చెందిన గుగులావత్ భీమ్ సింగ్ గతంలో, వ్యక్తి నాటు సారాయి తర లిస్తూ 12 మే



2022 రోజున పట్టుబడగా, కథలాపూర్ ఎమ్మార్వో ఒక సంవత్సరం కాలం పాటు నాటు సారా తరలించకుండా ఉండడానికి, ఒక లక్ష రూపాయల కూచికత్తుపై బైండోవర్ చేశారు. కానీ గుగులావత్ బీమ్ సింగ్ తన ధోరణి మార్చుకోకుండా నాటుసారే అమ్ముతూ, జనవరి 10వ తేదీన దొరకడంతో, కేసు నమోదు చేసి బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు కథలాపూర్ మండలం మెజిస్ట్రేట్ ఎమ్మార్వో సిహెచ్. శ్రీనివాస్ ముందు హాజరు పర్చారు. బైండోవర్ షరతులు మీరిన భీమ్ సింగ్‌కు ఒక లక్ష రూపాయల జరిమానా విధించగా, నిర్ణీత గడువులో జరిమానా రుసుము కట్టనందున ఒక సంవత్సర కాలం పాటు జైలు శిక్ష విధించి, జిల్లా కారాగారం కరీంనగర్‌కి రిమాండ్‌కు తరలించామని ఎక్సైజ్ సీఐ ఎం. రాధ తెలిపారు. మెట్పల్లి ఎక్సైజ్ సర్కిల్ నందు గల మెట్పల్లి,మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, కోరుట్ల, మరియు కథలాపూర్ మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా నాటు సారాయి తయారీ, అమ్మకాలు జరిపితే పై విధంగా చట్ట పరమైన కఠిన చర్యలు ఉంటాయని కావున ప్రజలు అటువంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కోరినారు. నాటు సారాయి గురించి ఎటువంటి సమాచారం ఉన్న 9440902708 నంబర్‌కు కాల్ చేసి సమా చారం అందించాలని, సమాచారం ఇచ్చిన వ్యక్తి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## 22న భారతమాత మహాహారతి

### నెక్లెస్ రోడ్డు భూమిపూజలో పాల్గొన్న కిషన్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి20(ప్రజామంటలు):** భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి సంవత్సరం భారత మాత మహా హారతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. ఈ నెల 22న నెక్లెస్ రోడ్డు పీపుల్స్ ప్లాజా వద్ద సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు భారత మాత మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్ పాల్గొంటారని తెలిపారు. దాదాపు 3 వేల మందికిపైగా అమ్మాయిలు భారత మాత వేషధారణలో పాల్గొంటారని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి కళా కారులు వస్తున్నారని అన్నారు. ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరూ భారత మాత మహా హారతి కార్యక్రమాన్ని తిలకించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నెక్లెస్ రోడ్డు పీపుల్స్‌ప్లాజాలో భారత మాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారతమాత మహా హారతి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్ రావు పాల్గొన్నారు. గత 6 సంవత్సరాలుగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో భారత మాత మహా హారతి కార్యక్రమాన్ని



నిర్వహిస్తున్నామని బీజేపీ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి తెలిపారు. శనివారం (ఈనెల 21న) సాయంత్రం ఎన్టీఆర్ గాడర్గన్ నుంచి పీపుల్స్ ఎలాజా వరకు భారత మాత విగ్రహాన్ని ర్యాలీగా తీసుకువచ్చి ప్రతిష్టిస్తామని వెల్లడించారు.

ప్రతి ఒక్కరూ భారత మాత మహాహారతి కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## ప్రజామంటలు క్యాలెండర్

# ఆవిష్కరించిన ఎఫ్.ఆర్.ఓ.

**రాయికల్ జనవరి 20 (ప్రజామంటలు):** సమాజంలో పత్రికల పాత్ర ఎంతో కీలకమని అటవీశాఖ క్షేత్ర అధికారి టి.భూమేష్ అన్నారు. శుక్రవారం ప్రజా




మంటలు పత్రికా క్యాలెండర్ ను ఆయన అటవీశాఖ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఎఫ్ ఆర్ వో మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికల పాత్ర ఎనలేనిదని, ప్రజలకు ప్రభుత్వానికి మూల స్తంభాలు పత్రికలని అన్నారు. ఒక సిరా చుక్క లక్ష మెదళ్ళను కదిలిస్తుందని, సమాజంలో పత్రికలను నాలుగవ స్తంభాలుగా పిలుస్తారని అన్నారు.పత్రికలు లేని సమాజాన్ని ఊహించలేమని, స్వాతంత్రోద్యమ కాలం నుండి నేటి వరకు పత్రికల పాత్ర వెలకట్టలేమని అన్నారు. పత్రికలను పాఠకులందరు గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా మంటలు రిపోర్టర్ అందె రంజిత్, రాయికల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాగిరెడ్డి రఘుపతి, కోశాధికారి కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, సీనియర్ పాత్రికేయులు వాసం లింబాద్రి, పాల్గొన్నారు.

# ప్రతి ఇల్లుకు కరంటు మీటర్ ఉండాలి

**ఎ.డి.ఇ. అశోక్**

**ఎల్కతుర్తి జనవరి 20 (ప్రజామంటలు):** మండలం లోని దామెర గ్రామాన్ని శుక్రవారం హనుమకొండ సర్కిల్ హౌస్ ఎ.డి.ఇ. అశోక్ సందర్శించి గ్రామస్థులతో



ఈ సంధర్బంగా అన్నారు. గ్రామములో కరంటు చోరీలకు పాల్పడద్దని ఉన్నారు అలాగే ఎస్సీలు ముఖ్యంగా మీటర్లను తప్పనిసరిగా కనెక్షన్ చేయించుకోవాలని ఎస్సీలు ఎస్టీలు కులం సర్టిఫికెట్ ఆధార్ కార్డు 850 రు ఉన్నట్లయితే వెంటనే మీటర్ తో పాటు కనెక్షన్ ఏర్పాటు చేస్తామని అన్నారు ప్రజలు కరెంటు చోరీలకు పాల్పడితే కఠినమైన చర్యలు ఉంటాయని వెంటనే మీటర్లు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. బావుల దగ్గర మోటార్లు స్టార్టర్లకు ఎలాంటి ప్రాబ్లం రాకుండా కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ లక్ష్మణ్ నాయక్, స్వామి నాయక్, లైన్మెన్ బాలరాజు, గ్రామ సర్పంచ్ చల్ల రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ గొర్రె ఆదాం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దూసరి మంగమ్మ అకాల మరణం

# కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి సంతాపం

**జనగామ జనవరి 20 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలో జనగామ జిల్లా డివైఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి దూసరి నాగరాజు మాతృమూర్తి మంగమ్మ అకాల మరణం.



పార్థివ దేహానికి డాక్టర్ కల్నల్ బిక్షపతి పూలమాలవేసి సంతాపం తెలిపారు. నాగరాజు మిత్రులు యాసారపు కర్ణాకర్, వటుపల్లి రేవంత్, బనుక శివరాజ్ యాదవ్, వినయ్, కుమార్, పిట్టల సురేష్, మంచికట్ల రాజేష్, రామకృష్ణ సంతోష్, దడిగే సందీప్ కుమార్, బాషపాక విష్ణు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కంటి వెలుగు పథకం

# చరిత్రలో నిలిచిపోతుంది

**సికింద్రాబాద్ జనవరి 20 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం పేదల కంటి చూపును బాగుచేసేందుకు నిర్వహిస్తున్న కంటి వెలుగు శిభిరాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని బన్సీలాల్ పేట డివిజన్ బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు మహమ్మద్ అబ్బాస్ కోరారు. శుక్రవారం కీస్ బ్లాక్ కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక నాయకులతో కలసి సందర్శించారు. మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, స్థానిక కార్పొరేటర్ కుర్మ హేమలత లక్ష్మీపతి లు కంటి వెలుగు శిభిరాలను ఏర్పాటు చేసి,



పేదలకు ఉచితంగా కంటి వైద్యం అందిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడ లేని పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కంటి వెలుగు ఇంచార్జీ , బోయిగూడ యూ.పీ.హెచ్.సీ. మెడికల్ ఆఫీసర్ డా. సుమధుర హాసిని, ఎండీ. జనార్ధన్, డీఈవో ప్రమీల, ఆశా వర్కర్లు రజని, బీ.ఆర్.ఎస్. నాయకులు నాగభూషణం, కుషాల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలతో వెట్టిచాకిరి చేయించడం దుర్మార్గం

**పశు మిత్రులకు వేతనం నిర్ణయించాలి**

**సీఐటీయూ జిల్లా కన్వీనర్ సులోచన**

**జగిత్యాల జనవరి 20 (ప్రజామంటలు):** పశు సంవర్ధక శాఖలో పనిచేస్తున్న పశు మిత్రులకు వేతనం నిర్ణయించి అమలుచేయాలని సీఐటీయూ జగిత్యాల జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన అన్నారు. జగిత్యాల జిల్లాలో పనిచేస్తున్న 50 మంది పశు మిత్రులు శుక్రవారం సీఐటీయూ కన్వీనర్ సులోచన ఆధ్వర్యంలో సీఐటీయూ లో చేరారు. ఈసంధర్బంగా 11 మంది పశుమిత్రలతో జగిత్యాల జిల్లా కమిటీని నియమించారు. ఈ సందర్బంగా సులోచన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ పరిధిలో పనిచేస్తున్న పశు మిత్రులు జంతువులకు ఆరోగ్యపరమైన సేవలు ఎలాంటి పారితోషకం లేకుండా వెట్టిచాకిరీతో రాష్ట్ర ప్రభుత్వం చేయించుకుంటున్నదని ఆరోపించారు. ఈ డిపార్ట్మెంట్లో రాష్ట్ర వ్యాప్తంగా 2500 మంది పశుమిత్రులు గత 8 సంవత్సరాల నుండి సేవలు అందిస్తున్నారని, ఎక్కువ మంది మహిళలే ఉన్నారని ఆమె తెలిపారు. వీరికి ఐకెపి ద్వారా ట్రైనింగ్ ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వము ఎలాంటి పారితోషికాలు నిర్ణయించకుండా పశువైద్య శాఖలో పశుమిత్రులుగా నియమించారని, వీరు వారికి కేటాయించిన ఊరుతో పాటు సబ్ సెంటర్ పరిధిలోని రైతులకు సంబంధించిన జంతువుల ఆరోగ్య సమస్యలను పర్యవేక్షిస్తుంటారని సులోచన తెలిపారు. రాత్రనక పగలనక ఎప్పుడు పిలిస్తే అప్పుడు వెళ్లి ఆవులు, బర్రెలు, మేకలు, గొర్రెలు, కోళ్లు, కుక్కలు జంతువులకు వైద్యపరమైన కృత్రిమ గర్భదారణ, వాక్సిన్, టీకాలు, నట్టల మందు వేయటం, శస్త్ర చికిత్సలు, గాలి కుంటు వ్యాధి, నీలి నలికా వ్యాధి, పొచ్చమ్మ వ్యాధి, దొబ్బ వ్యాధి తదితర సేవలు అందిస్తున్నా వీరికి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పారితోషకం లేకుండా పశుమిత్రులతో వెట్టి చాకిరి చేయించుకోవడం చాలా బాధాకరమన్నారు. ఆశ వర్కర్ల మాదిరిగా ప్రభుత్వమే బాధ్యత తీసుకొని వేతనం నిర్ణయం చెయ్యాలని సులోచన డిమాండ్ చేశారు. వేతనం నిర్ణయించకుండా వెట్టి చాకిరీ చేయించుకోవడం చాలా దుర్మార్గమని చెబుతూ రాబోయే రోజుల్లో పశుమిత్రులు




పోరాట మార్గం ద్వారా హక్కులు సాధించుకుంటారని వారికి సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. జనవరి నెలాఖరులో చలో హైదరాబాద్ కార్యక్రమ%శీ% చెయ్యాలని తీర్మానం చేయడం జరిగిందని సులోచన తెలియ చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పశుమిత్రలతో సీఐటీయూ ఆధ్వర్యంలో హైదరాబాద్ ను స్తంభింప చేస్తామని సులోచన హెచ్చరించారు. కార్యక్రమంలో పద్మ, సరిత, లావణ్య, ఓదావ్వ, రమ, రజిత, కదారి లావణ్య, వైష్ణవి, మమత, శైలజ, లత తదితరులు సీఐటీయూలో చేరారు. పశు మిత్ర జిల్లా నూతన కమిటీ, పశు మిత్ర జిల్లా అధ్యక్షురాలుగా శ్రీరాం పద్మ, కార్యదర్శిగా గోపినవేణి సరితలు నియామకం కాగా మరో 9 మందితో జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

# జగిత్యాల మాస్టర్ ప్లాన్‌పై చర్చ లేకుండానే తీర్మానామా ?

**హనుమాండ్ల జయశ్రీ ప్రశ్న**

**జగిత్యాల జనవరి 20 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ పైన చర్చించి నిర్ణయం తీసుకోవడానికి కౌన్సిల్ అత్యవసర సమావేశంలో ఎటువంటి చర్చ లేకుండా, ప్రతిపక్ష కౌన్సిలర్ల సూచన గాని, సలహ గాని తీసుకోకుండానే మెజారిటీ ఉంది అన్న ఒక్క ఉద్దేశ్యంతో ఎటువంటి చర్చ లేకుండానే డ్రాఫ్ట్ రద్దు చేస్తున్నట్లు తీర్మాణం చేసి, పై అధికారులకు పంపిస్తున్నట్లు చైర్మెన్ ప్రకటించడం అప్రజాస్వామికం అని, పట్టణాభివృద్ధిని పట్టించుకోకుండా జగిత్యాల కౌన్సిలర్ల నోరు నొక్కుతున్నారని 35వ వార్డ్ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ ఆరోపించారు. జగిత్యాల "మాస్టర్ ప్లాన్ ముసాయిదా 2041" కొరకు 08-03-2022 రోజున (మహిళాదినోత్సవం), రోజున 4.00 గంటలకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ముసాయిదా వివరాలు ఏవి తెలుపకుండానే, జోన్ల కు సంబందించి, చుట్టూ గ్రామాల విలీనాల పైన ఏ విషయం తెలియ చేయకుండా కేవలం పట్టణానికి సంబందించి రోడ్ల వెడల్పుకు సంబంధించి తెలియ చేసి తీర్మాణం చేసి పంపి, అక్కడ కౌన్సిల్ సభ్యులను తప్పుదోవ పట్టించారని ఆమె



ఆరోపించారు. ఇంకా, మున్సిపల్ ప్రత్యేక సమావేశంలో "ముసాయిదా ప్రణాళిక " గతంలో మున్సిపాల్ చేసిన తీర్మానంకు అనుకూలంగా కాకుండా, మార్పులు, చేర్పులతో వచ్చిందని ఎమ్మెల్యే మరియు అధికారులు కూడ చెపుతున్నారు. నిన్నటికి నిన్న మంత్రి కొప్పుల ఈశ్వర్, ముసాయిదాలో మార్పులు చేసి ప్రభుత్వ స్థలాలలోకి జోన్లను మారుస్తూ సవరణ చేస్తారనీ ప్రకటన విడుదల చేశారు. ఈ రకంగా పొంతన లేని సమాదానాల వల్ల గ్రామ రైతులు మరియు ప్రజలను ఏది నమ్మాలో తెలియని అయోమయ పరిస్థితిలోకి నెత్తివేసి, మున్సిపాల్ సమావేశంలో మేము రద్దు చేస్తూ చేసిన తీర్మానం సరియైనదేనా అని ప్రశ్నించారు. ముసాయిదా ప్రణాళిక సవరణ అనే విషయం, ప్రజల అభ్యంతరాలను దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వం నుండి కొత్త ముసాయిదాపై ఒక ప్రకటన రావాలి. అప్పటి వరకు ఈ పరిస్థితులు ఈ రకంగానే ఉంటాయి. కాబట్టి నేను రైతుల పక్షాన, ప్రజల పక్షాన వారి వెన్నంటే ఉండి ఈ మాస్టర్ ప్లాన్ ముసాయిదా రద్దు అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తానని, వీలైనంత తొందరగా ప్రభుత్వ ప్రకటన జారీ. అయ్యే విధంగా ముందుకు వెళ్ళాలని ప్రజలందరి పక్షాన జయశ్రీ డిమాండ్ చేశారు.

# ఎసిడి విద్యుత్ బిల్లులపై బిజెపి నిరసన

**హుజురాబాద్ జనవరి 20 (ప్రజామంటలు):** ట్రాన్స్కో ఇటీవల ప్రజలపై వేసిన ఎ సి డి బిల్లులను వెంటనే రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... గృహ విద్యుత్ వినియోగదారుల నుండి ముందస్తు వినియోగ డిపాజిట్ బిల్లుల పేరిట ప్రభుత్వం బలవంతంగా విద్యుత్ వినియోగదారుల నుండి బిల్లులు వసూళ్ళ చేయడం దారుణమని అన్నారు. ప్రభుత్వం సామాన్య మధ్యతరగతి ప్రజల రక్తం తాగుతుందని, పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమం , అభివృద్ధి కొరకు కెసిఆర్ ప్రభుత్వం చారన ఖర్చు చేసి అక్రమంగా బారాన దండుకుంటుందని ఆయన అన్నారు. విద్యుత్ వినియోగదారుల విషయంలో వ్యవహరిస్తున్న తీరే ఇందుకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం నిరుపేద మధ్యతరగతి ప్రజల జీవితాలతో చెలగాట మాడుతుందని ఆయన తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వానికి ప్రజల గురించి ఆలోచన చేసే మనసుంటే తక్షణంఏ సి డి డ్యూ బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు మండల అధ్యక్షుడు రాముల కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహా రాజు జిల్లా ఆఫీస్




సెక్రటరీ మాడుగుల ప్రవీణ్ జిల్లా అధికార ప్రతినిధి జెల్ల సుధాకర్, దురద అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతంరెడ్డి, కేసిరెడ్డి విజేందర్ రెడ్డి, నల్ల సుమన్, రావుల వేణు, ఒడ్నాల విజయ్ తదితరులు పాల్గొన్నారు. కాగా పోలీసులు బిజెపి నాయకులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు.

# పట్టింపులేని అధికార యంత్రాంగం

**అన్నదాత ఆగమాగం**

**తరిగొప్పుల జనవరి 20 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని ప్రతి గ్రామంలోని ఎటు చూసినా వరి పైర్లకు మోగి పురుగు, జింకు లోపాలతో ఇతర అనేక తెగులు రావడంతో అన్న దాతలు ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వం ప్రతి రైతుకు అందుబాటులో ఉండేలా మండలానికి ప్రత్యేక వ్యవసాయ అధికారి మరియు గ్రామ గ్రామనికి వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించారు. అయిన వారు వారి కార్యాలయాలకు తప్ప వ్యవసాయ పనుల నిమిత్తం రైతుకు రోగ నివారణ చర్యలను తెలపడానికి అందుబాటులో లేకపోవడంతో రైతు పరిస్థితి ఆచమ్య గోచరంగా తయారైంది. ఇష్టానుసారం అధిక మోతాదులో ఎరువులు వాడడంతో వరి నాట్లు రోగాలతో చనిపోతున్నాయి. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు కానీ ప్రతినిధులు గాని రైతుల గోసను పట్టించుకోకపోవడం గమనార్హం. సంబంధిత అధికారులు ఇకనైనా స్పందించి రైతుకు పంట నివారణ చర్యలను తీసుకొనిటట్లు అవగాహన కల్పించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.



# పాలకుర్తిలో దీప స్థంభ శాసనం

**చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి**

**జనగామ జనవరి 20 (ప్రజామంటలు):** జనగామ జిల్లా పాలకుర్తిలో దీప స్థంభ శాసనం ఉన్నట్లు చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి శుక్రవారం జనగామలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన పలు విషయాలను సవివరంగా వివరించారు.శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం ముందు దీప స్థంభం ఉంది .ఈ స్తంభంపై ఆలయ ముఖంగా గరత్మంతుడు దిగువన వీరాంజనేయ



శిల్పాలున్నాయి. ఈ శిల్పం కింద ఒకటి లేదా రెండు అక్షరాలతో 10 వరుసలు ఉన్నాయి. లిపిని బట్టి ఈ దీప స్థంభం 16వ శతాబ్దికి చెందినదిగా తెలుస్తున్నది. ఆనాటి నుండి అనేక సార్లు రంగులు, సన్నం వెస్తుండడంతో గుర్తించడానికి వీలులేకుండా ఉంది. ఆ రంగులను తొలగించడంలో ఆలయ సిబ్బంది సహాయ పడ్డారు. చూడగా అక్షరాలు పూర్తిగా చెదిరిపోయాయి. శాసనంలో "ఈ దీనికి" వంటి అక్షరాలు కనిపిస్తున్నాయి. దేనికి అనేది ఆ స్పష్టంగా ఉంది. ఇది దేవాలయానికి సంబంధించిన పురాతన చారిత్రక ఆధారం అని చెప్పాలి. ఆలయ ప్రాంగణంలో క్షేత్రపాలకుడైన భక్తాంజనేయ దేవాలయం ఎదురుగా ఒక పెద్ద శిల ఉంది . శిలపై హనుమనుకు ఎదురుగ ఒక చక్రం గంటు చిత్రంలో వేయబడ్డది. ఈ చిత్రం కూడా ఆలయ ప్రాచీన చరిత్రను తెలియజేస్తున్నది. ఈ చారిత్రిక ఆధారాలను ఆలయ పాలక పక్షం కాపాడుకోవాలని రత్నాకర్ రెడ్డి అన్నారు.



"మహాలింగార్చన" కార్యక్రమం పురస్కరించుకుని అనుబంధ దేవాలయం శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహాలింగార్చన కార్యక్రమం హారతి, మంత్రపుష్పం కార్యక్రమాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. పాల్గొన్న దేవస్థాన వేదపండితులు ముత్యాల శర్మ, అర్చకులు ద్యావళ్ల విశ్వనాథం, సాయికుమార్, ఈవో మరియు భక్తులు.

# హమాలీ బస్తీలో కంటి వెలుగు శిభిరం

**132 మందికి కంటి పరీక్షలు**

**సికింద్రాబాద్ జనవరి 20 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ హమాలీబస్తీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిభిరంలో రెండో రోజు శుక్రవారం



మొత్తం 132 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని, ఇందులో 65 మందికి కంటి అద్దాలను ఇచ్చినట్లు కంటివెలుగు క్యాంప్ ఇంచార్జీ డాక్టర్లు డా. ప్రశాంతి, డా. మౌనిక లు తెలిపారు. అలాగే 28 మందిని కంటి సర్జరీలకు రెఫర్ చేయగా, 21 మందికి అవసరమైన కంటి అద్దాల కోసం ఇండెంట్ పెట్టామని తెలిపారు. మిగితా వారికి మందులు, ఐ డ్రాప్స్ లను అందచేశామన్నారు. కార్యక్రమంలో పీ.హెచ్.ఎన్. సత్తమ్మ, ఏ.ఎన్.ఎమ్ జీనత్ బీ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# అవేర్ సంస్థ పై ఆరోపణలు సత్య దూరం

**మాపై కొందరు తప్పుడు ప్రచారం**

**'అవేర్ సంస్థ' వివరణ**

**సికింద్రాబాద్ జనవరి 20 (ప్రజామంటలు):** అవేర్ స్వచ్ఛంద సంస్థ గత 48 ఏండ్లుగా అనేక లక్షల మంది దారిద్ర్యరేఖ కింద ఉన్న పేద కుటుంబాలకు సాయమందించి, అనేక అవార్డులు, పురస్కారాలు పొందిందని, అలాంటి సంస్థ పై వచ్చిన ఆరోపణలను అవేర్ సంస్థ ఒక ప్రకటనలో ఖండించింది. ఈనెల 20న 'ప్రజామంటలు' దినపత్రికలో ప్రచురితమైన వార్తలో వాస్తవాలు లేవని, కొందరు భూకబ్జా దారులు, అవినీతి పరుల ఆరోపణలను పరిగణలోనికి తీసుకోవడం సరికాదని సంస్థ పేర్కొంది. 1977 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఆసుపత్రి నిమిత్తం ఖమ్మంలో భూమిని కేటాయించి, హక్కు పత్రాలు కూడ ఇచ్చిందన్నారు. సదరు స్థలంలో అవేర్ ఆసుపత్రిని నిర్వహిస్తున్నామన్నారు. 1979లో అవేర్ సంస్థ విద్యాలయాల కోసం రాష్ట్ర ప్రభుత్వం అశ్వారావుపేటలో 30 ఎకరాల భూమిని కేటాయించి, పట్టాలు కూడ ఇచ్చిందన్నారు. 1983లో అవేర్ సంస్థ శ్రీశైలం హైవే రోడ్డులో 72 ఎకరాల భూమిని స్వంతంగా కొని, ఆ ప్రాంగణంలో అనేక విద్య, శిక్షణ తరగతులను నిర్వహిస్తోందన్నారు. 1992లో సంస్థ బైరామల్ గూడ లో ప్లాట్స్ను కొని, ఆ ప్లాట్లను హెచ్ఎండీఏ అనుమతి పొందిందని, అందులో ఎలాంటి పార్కు లేదన్నారు. గత 32 ఏండ్లుగా ఆ స్థలం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించి, సంస్థ ఆదీనంలోనే ఉందన్నారు. వీటన్నంటికి సంబంధించిన డాక్యుమెంట్లు, అనుమతులు తమ దగ్గర ఉన్నాయన్నారు. నిరుపేదలు, గిరిజనుల సేవలో నిమగ్నమైన స్వచ్ఛంద సంస్థ అవేర్ అని పేర్కొన్నారు.


## హామీ నిలబెట్టుకున్నవు

# - శబాష్ సంజయ్ అన్న

### జగిత్యాల భారాస పార్టీ నాయకులు.

**జగిత్యాల జనవరి 20 (ప్రజామంటలు):** మున్సిపల్ ఛైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్ అధ్యక్షతన అత్యవసరంగా ఏర్పాటైన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో జగిత్యాల మాస్టర్ ప్లాన్ ముసాయిదా రద్దు చేస్తున్నట్లు తీర్మానించారు. ఈ కార్యక్రమముకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని ఏకగ్రీవ తీర్మానం అవ్వడంలో పెద్దన్న పాత్ర పోషించాడు. గత 15 రోజులుగా నిరవధికంగా






జగిత్యాల మాస్టర్ ప్లాన్ ముసాయిదా పై జరుగుతున్న ఆందోళనల్లో చివరికి గెలిచింది ప్రభావిత విలీన గ్రామ ప్రజలు కానీ గెలిపించిన నాయకుడు మాత్రము మన ఎమ్మెల్యే సంజయ్ అన్న అంటూ ప్రశంశల జల్లులు కురిపిస్తున్న పట్టణ స్థాయి బారాస పార్టీ నాయకులు. మాస్టర్ ప్లాన్ ముసాయిదా రిలీజ్ చేసినప్పటి రోజు నుండి ప్రతీ వర్గం అందునా ముఖ్యంగా రైతులు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. కానీ ఎమ్మెల్యే సంజయ్ అన్న ఎప్పటికప్పుడు ప్రతీ సందర్భంలో ఆ వ్యతిరేకతలకు ధీటుగా ప్రజా పక్షానికి భరోసా కల్పిస్తూ ఉన్నాడు. కానీ అవకాశం కోసం ఎదురుచూస్తున్న ప్రతిపక్షం ప్రజలలో అనవసరపు భయాందోళనలను పెంచుతూ వాళ్ళను ఎగదోస్తు రోడ్లకు ఈడ్చారు. జిల్లా వ్యాప్తంగా అష్ట దిగ్బంధనం, సకల జనుల సమ్మె లాంటి కార్యక్రమాలు బలవంతంగా చేయించారు. ఇలా జరుగుతున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అధికార పార్టీ కార్యకర్తలలో కూడా తీవ్ర ఆందోళనలు తలెత్తాయి. కానీ ఈ విషయం పైనే మొదటి నుండి చిత్తశుద్ధితో సంజయ్ అన్న ప్రజలకు భరోసా కల్పిస్తూ నేను రాజకీయాలు చేయడానికి కాదు ప్రజా సేవ మాత్రమే లక్ష్యంగా ప్రత్యక్ష రాజకీయాలకు వచ్చాను. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు చెందిన సెంటు భూమి కూడా అన్యాయంగా పోదని హామీ ఇస్తున్నాను. తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని, బీఆర్ఎస్ సర్కారు రైతులకు అన్యాయం చేయదని స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు. కాగా ఎప్పటికప్పుడు నిరసనలు, వ్యతిరేకతను రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్ తో అధిష్టానం దృష్టికి తీసుకువెలుతూ సమస్య పట్ల పూర్తి స్థాయి వివరణ ఇస్తూ ఎట్టకేలకు ముసాయిదా రద్దు పరచడంలో సఫలీకృతులయ్యారు. ఈ మాస్టర్ ప్లాన్ ముసాయిదా రద్దు వల్ల ఇటు ప్రభావిత విలీన గ్రామ ప్రజలలో, పార్టీ శ్రేణులలో ఎంతో ఆనందాన్ని నింపిన వాడు అయ్యాడు. అలాగే అవకాశవాద ప్రతిపక్షానికి చెంపపెట్టు గా మారింది అంటూ "హామీ నిలబెట్టుకున్నవు - శబాష్ సంజయ్ అన్న మీకు ఇవే సెల్యూట్" అని జగిత్యాల బారాసా శ్రేణులు, అభిమానులు అంటున్నారు.

## జగిత్యాల మాస్టర్ ప్లాన్ను

# అస్తవ్యస్తం చేసింది కాంగ్రెస్ పార్టీయే

**జగిత్యాల జనవరి 20 (ప్రజామంటలు):** ప్రస్తుత మాస్టర్ ప్లాన్ ముసాయిదాపై రైతులను రెచ్చగొట్టి ధర్నాలు, ఆందోళనలు చేపట్టింది కాంగ్రెస్, బిజెపి




పార్టీలేనని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. జగిత్యాల మాస్టర్ ప్లాన్ ను మారుతున్న పరిస్థితులకనుగుణంగా కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల కనుగుణంగా మాస్టర్ ప్లాన్ ముసాయిదాను రూపొందించి, అభ్యంతరాలకు 60 రోజుల గడువివ్వడం జరిగిందన్నారు. ఐతే, కాంగ్రెస్, బిజెపి పార్టీలు రెండూ కూడా రైతులను రెచ్చగొట్టి ధర్నాలు, ఆందోళనలకు దిగారని ధ్వజమెత్తారు. మాస్టర్ ప్లాన్ పాపం అంతా కేంద్రందేనని దుయ్యబట్టారు.

## తాడిచెట్టు పైనుండి పడిన

# గీతకార్మికునికి తీవ్ర గాయాలు

**సైదాపూర్ జనవరి 20 (ప్రజామంటలు):** సైదాపూర్ మండలంలోని సోమారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు పడాల కొంరయ్య వృత్తి లో భాగంగా బుధవారం సాయంత్రం సుమారు 4:30 గంటలకు తాడిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడి తీవ్ర గాయాలు కాగా అతనిని స్థానికులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# పనిచేసే ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం మాది

### కబుర్లు చెప్పి కాలం వెలిబుచ్చే నైజం బిజెపిది

### 31న ఐటీ మంత్రి కేటీఆర్ హుజురాబాద్ రాక

### ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

**హుజురాబాద్ జనవరి 20 (ప్రజామంటలు):** తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం సీఎం కేసీఆర్ లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ పనిచేసే ప్రభుత్వం మాది అని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని బి అర్ ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్రంలో పర్యటించిన ప్రజల బాధలను అవగతం చేసుకున్న సి.ఎం.కెసిఆర్ ప్రజలకు కావలసిన అన్ని రకాల సంక్షేమ పథకాలను రాష్ట్రంలో ప్రవేశపెడుతూ దేశానికి మోడల్ అయ్యారని అన్నారు రాష్ట్రంలో ఉచిత విద్యుత్తు కానీ రైతుబంధు పథకం కానీ కళ్యాణ లక్ష్మి పథకం కానీ దేశంలోని ఏ రాష్ట్రంలో అమలులో లేవని తెలిపారు. హుజురాబాద్ లో ఏం అభివృద్ధి చేశావో చెప్పాలని తాను సవాల్ విసిరినప్పటికీ జవాబు చెప్పలేని ఈటల రాజేందర్ మొఖం చాటేసాడని అన్నారు కేంద్రం నుండి నిధులు తెస్తామని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పినా ఈటల రాజేందర్ ఏడాదిన్నర కాలంలో ఎన్ని నిధులు తెచ్చాడో ప్రజలకు తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు కనీసం ఎమ్మెల్యే కోటా నుండి లక్ష రూపాయలైనా హుజురాబాద్ అభివృద్ధికి మంజూరు చేశాడా అన్నది స్పష్టం చేయాలని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన ఈటెల రాజేందర్ కనీసం పాత్రికేయులకు ప్లాట్లు కూడా ఇవ్వలేదని ఆయన అన్నారు. అతి త్వరలో వారికి ప్లాట్లు అందించడం జరుగుతుందని మాది చేతల ప్రభుత్వమని అన్నారు. మంత్రిగా పని చేసిన ఈటెల రాజేందర్ తన స్థాయిని మించి విమర్శలు చేస్తున్నారని, ఇంతకాలం ఈటెల రాజేందర్ విమర్శలు చేస్తే సహించామని ఇకముందు సహించేది లేదని ఆయన అన్నారు. ప్రజలకు మేలు చేయాలి కానీ ఈటెల రాజేందర్ మేలు చేస్తున్నట్లు నటిస్తున్నారని ప్రజలు గమనించి వచ్చే ఎన్నికల్లో ఓడిస్తారని ఆయన అన్నారు. ఎప్పుడూ



తెలంగాణ రాష్ట్రం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం కూడా అమలుపరిచిన విషయం ప్రజలకు తెలిసిందేనని అన్నారు. 20 సంవత్సరాల పాటు టిఆర్ఎస్ పార్టీలో ఉండి అన్ని పదవులు అనుభవించి తన స్వార్థం కోసం పార్టీ మారిన ఈటల రాజేందర్ కు ఈ విషయాలు తెలియని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమం ఎంతో అద్భుతమైన పథకమని ప్రజల కంటిచూపు సమస్యలు దూరం చేసే ఒక గొప్ప పథకము అని, ఇది మానవత్వంతో సీఎం కేసీఆర్ ఆలోచించిన పథకమని కౌశిక్ రెడ్డి అభివర్ణించారు.. కంటి వెలుగు కార్యక్రమాన్ని ఇతర రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం ప్రశంసించిన విషయం బిజెపి నాయకులకు అర్థం కావడం లేదా అని అన్నారు. దళితుల అభివృద్ధి కోసం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెడితే అపహాస్యం చేసిన ఈటెల రాజేందర్ దళిత బంధు పథకం ద్వారా లబ్ధి పొందిన కారును ప్రారంభించారన్న విషయం ఆయన మరిచిపోయారని అన్నారు.

**కబుర్లు చెప్పి కాలం వెళ్లబుచ్చిన బిజెపి నాయకులు:**

టిఆర్ఎస్ పార్టీలో ఉండి పదవులు అనుభవించిన తర్వాత పార్టీ మారిన బిజెపి నాయకుడు ఈటెల రాజేందర్ ప్రజలకు మేలు చేయకుండా కబుర్లు చెప్పి కాలం వెళ్లబుచ్చుతున్నారని ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత విమర్శలు చేసే ఈటెల రాజేందర్ తెలంగాణ రాష్ట్రంలో ఉండే సంక్షేమ పథకాలు బిజెపి పాలిత రాష్ట్రాలలో ఈ పథకాలు ఎందుకు లేవు జవాబు చెప్పాలని కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు.

**ఈనెల 31న మంత్రి కేటీఆర్ హుజురాబాద్ రాక**

హుజురాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల్లో పాల్గొనడానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఈనెల 31న హుజురాబాద్ నియోజకవర్గం లో పర్యటించనున్నారని ఆయన అన్నారు కమలాపూర్ మండలంలో 70 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేస్తారని, హుజురాబాద్ పట్టణంలో అభివృద్ధి పనులకు ప్రారంభిస్తారని జమ్మికుంట పట్టణంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాబోయే రెండు మూడు రోజుల్లో మండలాల వారీగా కార్యకర్తలతో సభలు సమావేశాలు నిర్వహిస్తానని కేటీఆర్ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, టి. రాజేశ్వరరావు, జెడ్పిటిసి సభ్యులు శ్రీరామ్ శ్యాం, స్థానిక ప్రజా ప్రతినిదులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు నిపుణులతో కమిటీ వేయండి

### వరస ఘటనలు జరుగుతున్నా పట్టించుకోరా..?

### సీఎస్ శాంతికుమారికి మాజీ మంత్రి మర్రి లేఖ

**సికింద్రాబాద్ జనవరి 20 ( ప్రజామంటలు):** ఇటీవల నగరంలో వరసగా జరుగుతున్న భారీ ఫైర్ యాక్సిడెంట్ల ఘటనలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చేందుకు నిపుణులతో కూడిన కమిటీని వేయాలని నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ (ఎన్.డీ.ఎమ్.ఏ) మాజీ వైస్ ప్రెసిడెంట్, బీజేపీ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఐఏఎస్ అధికారి శాంతికుమారి కి లేఖ రాశారు. మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న సనత్ నగర్ నియోజకవర్గంలో కేవలం 10 నెలల వ్యవధిలోనే వరసగా మూడు భారీ అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, అమాయకులు చనిపోగా, కోట్ల రూపాయల ఆస్థి నష్టం వాటిల్లిందన్నారు. ఫైర్ యాక్సిడెంట్ లు జరిగినప్పుడు ఫొటోలకు ఫోజులచ్చి, ఇకపై ఇలా జరగకుండా చర్యలు తీసుకుంటామని టైంపాస్ మాటలు చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వ నేతలు ఆ తర్వాత ఆ విషయాన్ని మరిచిపోతున్నారని, ఎలాంటి చర్యలు తీసుకోకపోతుండటంతో ఫైర్ ప్రమాదాలు సాధారణంగా మారుతున్నాయన్నారు. కేవలం ప్రచారా ఆర్భాటాల కోసమే ఆలోచించే నేతలు, భవిష్యత్ లో ప్రమాదాలు చోటు చేసుకోకుండా కార్యాచరణ రూపొందించి, అమలు చేయకపోతుండటం బాధాకరమన్నారు. బోయిగూడ ఫైర్ యాక్సిడెంట్ లో 12 మంది బీహరీ కార్మికులు చనిపోగా, రూబి మోటర్స్, లాడ్జీ ఘటనలో అమాయకులైన 8 మంది ప్రాణాలు కొల్పోయారన్నారు. ఇలా రెండు పెద్ద అగ్నిప్రమాదాలు జరిగినప్పటికి ఏమాత్రం స్పందించని ప్రభుత్వం భవిష్యత్ ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సర్కార్ పెద్దల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. తాజాగా మినిస్టర్ రోడ్డు లోని 5 అంతస్తుల బిల్డింగ్ లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుందన్నారు. సిటీలో 20 వేలకు పైగా దుకాణాలు, బిల్డింగ్ లు అక్రమంగా, నిబంధనలకు విరుద్దంగా ఉన్నాయని సాక్షాత్తు మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ సెలవిచ్చారని, ప్రభుత్వంలో మంత్రిగా ఉండి, అక్రమ బిల్డింగ్లు, అక్రమ సంస్థల నిర్వహణపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం వారి చేతకానితనానికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్ర విపత్తుల మేనేజ్మెంట్ అథారిటీ (ఎస్.డీ.ఎం.ఏ) కు చైర్మన్ గా కూడ ఉన్న ముఖ్యమంత్రి మొక్కుబడిగా వ్యవహరించకుండ ఇప్పటి నుంచైన అథారిటీలోని



ప్రతినిధులతో తరచుగా సమావేశాలు నిర్వహిస్తూ, ప్రమాదాల నివారణకు పకడ్బందీ కార్యాచరణ రూపొందించి, అమలు చేయాలని కోరారు. ఓటు బ్యాంకు ప్రయోజనాలను పక్కన పెట్టి, ప్రజల ప్రాణాల రక్షణను పరిగణలోనికి తీసుకోవాలని మర్రి శశిధర్ రెడ్డి సూచించారు. గురువారం మినిస్టర్ రోడ్డు లో సంబవించిన ఘోర అగ్ని ప్రమాదంలో నష్టపోయిన సమీప కాలనీలోని బాధితులను తక్షణం అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# నంబర్ ప్లేట్ లేని వాహనాల సీజ్

**కాజీపేట ఎ.సి.పి.**

**ఎల్కతుర్తి జనవరి 20 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి నెంబర్ ప్లేట్ లేని వాహనాలను తక్షణమే సీజ్ చేయాలని కాజీపేట ఏసిపి పి. శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సాయంత్రం ఎల్కతుర్తి సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, ఎస్సై జక్కుల పరమేష్ సిబ్బందితో, వాహనాల తనిఖీ చేపట్టారు. వారితో ఏసీపి మాట్లాడుతూ వాహన యజమానులు ఎవరైనా సరే నంబర్ ప్లేట్ లేకపోతే వాహనాలు సీజ్ చేసి కోర్టుకు తరలిస్తామని హెచ్చరించారు. సెకండ్ హ్యాండ్ వాహనాలు కొనుగోలు చేసేవారు తప్పనిసరి వాహన పత్రాలు సరి చూసుకున్న తర్వాతనే కొనుగోలు చేయాలన్నారు. అదేవిధంగా మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు తో, పాటు వాహనాన్ని సీజ్ చేస్తామన్నారు. ఎవర్ని ఉపేక్షించేది లేదన్నారు. 2 వాహనాలు సీజ్ చేసినారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్లు కుమారస్వామి, రవికుమార్, పోలీస్ సిబ్బంది వెంకన్న, వలి సోమేశ్వర్ నాయక్,



తిరుపతి, మహేందర్ తదితరులున్నారు.

## కాషాయం తీర్థం పుచ్చుకున్న

# కాంగ్రెస్ ఎంపీటీసీ గోపిశర్మ

### 'కమలం' గూటికి గూటికి 'హస్తం' నాయకులు

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ తో పాటు పలువురి చేరిక

**భీమదేవరపల్లి జనవరి 20 (ప్రజామంటలు):** ఇటీవల మండలంలో చోటు చేసుకున్న పరిణామాలలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఒకే ఒక ఎంపీటీసీ సభ్యుడు (మాణిక్యపూర్) గోపిశర్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు




ఊసకోయిల ప్రకాష్ శుక్రవారం ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపి గూటికి చేరారు. వీరు వృక్ష ప్రసాద దాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాషాయం కండువా కప్పుకున్నారు. దీంతో మండలంలో కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో కమలం గూటికి చేరుకోవడంతో కాంగ్రెస్కు భారీ నష్టం వాటిల్లినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎందుకంటే గతంలో మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి తెరాసలో చేరినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీని వీడిపోకుండా కార్యకర్తలను కాపాడుతూ మండలంలో కాంగ్రెస్ ను కాపాడమని ప్రకాష్ గోపీశర్మ లు తెలిపారు. కానీ ప్రస్తుతము కాంగ్రెస్ లో జరుగుతున్న పరిణామాలతో విభేదించి తాము బిజెపిలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జనపరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.... బిజెపి బలోపేతానికి ఇంకా వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు త్వరలో కాషాయం కండువా కప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నారని హుస్నాబాద్ నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరవేయడం తథ్యం అని అన్నారు. తీర్థం పుచ్చుకున్న కాంగ్రెస్ నాయకులు ఒద్దుల సంపత్, మాట్ల మొగిలి, మోహన్, కిరణ్, రవీందర్, లక్ష్మీపతి కాంగ్రెస్ కార్యకర్తలు హుజురాబాద్ శాసనసభ్యులు ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరడం జరిగింది.

## ఫిబ్రవరిలో బడ్జెట్ సెషన్..

# జగన్ డ్రీం నెరవేరే చాన్స్...?

ఏపీ శాసన సభ సమావేశాలు ఫిబ్రవరిలో జరుగుతాయని అంటున్నారు. నిజానికి మార్చిలో మొదలెట్టి నెలాఖరు వరకూ కంటిన్యూ చేస్తారు. కానీ ఏపీలో మార్చి నెలకు చాలా ఇంపార్టెన్స్ ఉంది. మార్చి 34 తేదీలలో విశాఖ వేదికగా గ్లోబల్ సమ్మిట్ ని నిర్వహిస్తున్నారు. అదే నెల 28 29 తేదీలలో జీ 20 సన్నాహక సదస్సు విశాఖలోనే నిర్వహిస్తున్నారు. అలా మార్చిలో చూస్తే ఇంటర్నేషనల్ ఈవెంట్స్ రెండు ఉన్నాయి. దాంతో వాటితో క్లాష్ రాకుండా ముందే అసెంబ్లీ సమావేశాలు పెట్టుకుని బడ్జెట్ ని ఆమోదిస్తే బాగుంటుంది అని ప్రభుత్వ వర్గాలు ఆలోచిస్తున్నాయి అని అంటున్నారు. అసెంబ్లీ వర్షాకాల సమావేశాల తరువాత మళ్ళీ జరగలేదు. శీతాకాల సమావేశాలు నిర్వహిస్తారు అని వార్తలు వచ్చినా జరపలేదు. దాంతో ఈసారి బడ్జెట్ సెషన్ ని కనీసంగా పాతిక రోజుల పాటు నిర్వహిస్తారు అని అంటున్నారు. ఈ బడ్జెట్ సమావేశాలలోనే కీలక బిల్లులను ఆమోదిస్తారు అని తెలుస్తోంది. అదే విధంగా మూడు రాజధానుల బిల్లుకు మోక్షం కలుగుతుంది అని అంటున్నారు. గతంలో మూడు రాజధానుల మీద ప్రభుత్వం చట్టం చేసి ఉప సంహరించుకుంది. ఇక అమరావతి రాజధాని మీద హై కోర్టు తీర్పు చెప్పేసింది. ఏపీకి ఏకైక రాజధానిగా అమరావతి ఉంటుంది అని కూడా స్పష్టం చేసింది. దాని మీద ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్ళింది. ఆ విచారణ ఈ నెలాఖరులోఉంది. దాంతో సుప్రీం కోర్టు ఏమి చెబుతుంది అన్నది చూసుకుని బడ్జెట్ సెషన్ లో మూడు రాజధానుల బిల్లుని ఆమోదిస్తారు అని అంటున్నారు. ఇక గతంలో జరిగిన తప్పులను పునరావృత్తం కాకుండా చూసుకోవాలని కూడా ప్రభుత్వం ఆలోచిసోంది. ఈ ఏడాది ఉగాది నుంచి విశాఖ నుంచి పాలన చేయాలని జగన్ ఆశిస్తున్నారు. ఈసారి ఉగాది మార్చి నెలలో వస్తోంది. దాంతో దాని కంటే ముందు బడ్జెట్ సెషన్ లో ఒక చట్టం చేయడం ద్వారా అధికారికంగా పాలనను విశాఖ తీసుకెళ్లే ఉద్దేశ్యం ఉంది అని అంటున్నారు. ఒక విధంగా జగన్ డ్రీం ఈ బడ్జెట్ సెషన్ లో నెరవేరుతుంది అని అంటున్నారు. ఈసారి బడ్జెట్ కూడా ఎన్నికల కోసం అన్నట్లుగా ఉంటుంది అని అంటున్నారు. బడ్జెట్ లో సంక్షేమం తో పాటు అభివృద్ధి పెద్ద పీట వేయాలని కూడా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. దాంతో ఈసారి బడ్జెట్ లో అనేక కీలక ప్రాజెక్టులు కూడా కదిలే అవకాశాలు ఉన్నట్లుగా చెబుతున్నారు. అదే విధంగా సంక్షేమ పథకాల విషయంలో కూడా మరిన్ని చేరుస్తారు అని వినిపిస్తోంది. తెలుగుదేశం అధినాయకుడు చంద్రబాబు ఈ బడ్జెట్ సెషన్ కి సైతం హాజరయ్యే అవకాశాలు లేని వేళ రాజకీయ రచ్చ కంటే అధికార పార్టీ తీసుకువచ్చే బిల్లులు ఏంటి అన్న దాని మీదనే సమావేశాలు ఆసక్తిని పెంచే అవకాశం ఉంది అంటున్నారు



# ఆస్కార్ నామినేషన్ల కోసం పోటీ

## 301 సినిమాలు జాబితాలో ఉన్నట్లు వెల్లడి


ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రముఖులు, ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ప్రతిష్టాత్మక ఆస్కార్ పురస్కారాలకు సమయం ఆసన్నం అయ్యింది. ఆస్కార్ కోసం జనవరి 11 నుండి 17 వరకు ఓటింగ్ నిర్వహించారు. ఈ ఓటింగ్ లో 80 దేశాలకు సంబంధించిన అకాడమీ సభ్యులు పాల్గొన్నారు. 5 ఏళ్ల ఆస్కార్ చరిత్రలో ఎప్పుడు నమోదు కానన్ని ఓట్లు ఈసారి నమోదు అయినట్లుగా అకడమీ అధికారికంగా ప్రకటించింది. ఇంత భారీ ఎత్తున ఓటింగ్ జరిగిన నేపథ్యంలో ఫలితాలు ఎలా ఉంటాయి అనేది ప్రతి ఒక్కరు కూడా ఆసక్తిగా ఎదురు చూసేలా చేస్తున్నాయి అనడంలో సందేహం లేదు. ఆస్కార్ అవార్డుల నామినేషన్స్ ప్రకటన కోసం ఇండియా గతంలో ఎప్పుడు లేనంత ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఆర్ఆర్ఆర్ సినిమాతో పాటు మరి కొన్ని సినిమాలు కూడా ఓపెన్ కేటగిరీలో నామినేషన్స్ కోసం పోటీ పడుతున్నాయి. అందులో ఆర్ఆర్ఆర్ సినిమాలోని పలు విభాగాలు నామినేషన్స్ ను సొంతం చేసుకుంటాయని అంతా నమ్మకంతో ఉన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పదుల కొద్ది భాషల సినిమాలు ఈసారి ఆస్కార్ బరిలో పోటీ పడేందుకు సిద్ధంగా ఉన్నాయి. మొత్తంగా 301 సినిమాలు పురస్కారం నామినేషన్స్ ను దక్కించుకునేందుకు పోటీ పడుతున్నాయి. అందులో ఎన్ని సినిమాలు నామినేషన్స్ ను దక్కించుకుంటాయి అనేది చూడాలి. ఆస్కార్ అవార్డుల యొక్క నామినేషన్స్ ను ఈనెల 24న ప్రకటిస్తారు. ఆ నామినేషన్స్ ను దక్కించుకోవడం కూడా చాలా గొప్ప విషయం అన్నట్లుగా అంతా భావిస్తారు. ఆస్కార్ నామినేషన్స్ ను సొంతం చేసుకున్న సినిమాలకు మార్చి 12వ తారీకున అవార్డులను ప్రధానం చేయబోతున్నారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డుల వేడుకలో మన ఆర్ఆర్ఆర్ పేరు వినిపించేనా అనేది జనవరి 24వ తారీకున క్లారిటీ రాబోతుంది.





# ఆస్కార్‌కు ఆర్ఆర్ఆర్ నామినేషన్

## ఫిల్మ్ ఫెడరేషన్ తీరుపై జక్కన బాధ




టాలీవుడ్ జక్కన్న రాజమౌళి తన ఆర్ఆర్ఆర్ సినిమాను ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధికారికంగా ఆస్కార్ కు నామినేట్ చేయక పోవడం పట్ల మొదటి సారి స్పందించాడు. దేశం తరపున అధికారికంగా ఆస్కార్ ఎంట్రీ లభించక పోవడం పట్ల నిరాశ చెందాను. ఆ సమయంలో చాలా బాధగా అనిపించిందని రాజమౌళి అన్నాడు. ఆర్ఆర్ఆర్ సినిమా దేశం తరపున ఆస్కార్ అవార్డులకు అధికారికంగా ఎంట్రీ ఇచ్చి ఉంటే బాగుండేది. విదేశీయులు కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి నిబంధనలు ఏంటీ... ఎలా వర్క్ చేస్తుంది.. ఏ ప్రాతిపదికన ఆస్కార్ కు ఎంపిక చేస్తారు అనే విషయం నాకు తెలియదు కనుక నేను ఆ విషయం గురించి ఎక్కువగా మాట్లాడాలి అనుకోవడం లేదు.ఆస్కార్ కు అధికారికంగా ఎంట్రీ సాధించక పోవడం పట్ల ఎక్కువగా ఆలోచించలేదు. దాని గురించి ఆలోచిస్తూ ఉండే వాళ్లం కాదు మేము. ముందడుగు వేయాలి అనుకున్నాం.. అందుకోసం మా వంతు ప్రయత్నాలు చేశాం. మన దేశంకు చెందిన లాస్ట్ ఫిల్మ్ షో కు ఆస్కార్ షార్ట్ లిస్ట్ లో చోటు దక్కడం ఆనందంగా ఉందని జక్కన్న పేర్కొన్నాడు. భారత్ నుండి అధికారిక ఎంట్రీ దక్కక పోవడంతో రాజమౌళి అంతర్జాతీయ స్థాయి ప్రమోషనల్ ఏజెన్సీ తో ఒప్పందం కుదుర్చుకుని నేరుగా ఆస్కార్ కి నామినేట్ అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. అందులో భాగంగానే ఇప్పటికే గో÷-డలెన్ గ్లోబ్ అవార్డుతో పాటు పలు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ స్థాయి అవార్డులు ఆర్ ఆర్ ఆర్ ను వరించాయి. ఆస్కార్ నామినేషన్స్ పై ఇంకా కూడా ఆర్ ఆర్ ఆర్ యూనిట్ సభ్యులు ఆసక్తిగా ఉన్నారు. నాటు నాటు షార్ట్ లిస్ట్ లో ఉండటంతో నామినేషన్స్ ను దక్కించుకునే అవకాశం ఉంది అంటూ యూనిట్ సభ్యులతో పాటు ప్రేక్షకులు అంతా ఆసక్తిగా ఉన్నారు. ఈ నెల 24న ఆస్కార్ నామినేషన్స్ ను ప్రకటించనున్నారు. మార్చి నెలలో అవార్డుల ప్రధానోత్సవం ఉంటుంది.

# యూఎస్‌లో వీరసింహారెడ్డి దూకుడు

## 1.04 మిలియన్ డాలర్ల గ్రాస్ కలెక్షన్లతో రికార్డు

నటసింహం.. నందమూరి బాలకృష్ణ గత కొంత కాలంగా బాక్సాఫీసు వద్ద సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తున్నాడు. తాజాగా వీర సింహారెడ్డి సినిమాతో సంక్రాంతి బరిలో దిగి భాక్సాఫీసును బద్ధలు కొట్టాడు. కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించాడు. ముఖ్యంగా అమెరికాలో బాలయ్య బాబుకు విపరీతమైన ఫ్యాన్స్ ఉన్నారు. ఆయన చాలా సినిమాలు అక్కడ కూడా విడదలడం భారీ స్థాయిలో కలెక్షన్లు సాధించడం పరిపాటిగా మారింది. తాజాగా వచ్చిన వీరసింహా రెడ్డి అమెరికాలో 1.04 మిలియన్ డాలర్ల గ్రాస్ కలెక్షన్ల రాబట్టి సరికొత్త రికార్డు సృష్టించింది. ఇది అన్ని సినిమాలకంటే ఈ సినిమాకే పెద్ద మొత్తంలో కలెక్షన్లు వసూలు అయ్యాయి. అలాగే నందమూరి బాలకృష్ణ కెరియర్ లో అఖండ సినిమా మొన్నటి వరకు అత్యధిక కలెక్షన్లు అందుకున్న సినిమాగా నిలిచింది. బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా అమెరికాలో రిలీజ్ అయి 1 మిలియన్ డాలర్ల కలెక్షన్లను సాధించింది. అంతకు ముందు నందమూరి తారక రామారావు జీవితం ఆధారంగా తెరకెక్కిన ఎన్టీఆర్ బయోపిక్.. ఎన్టీఆర్ కథానాయకుడు సినిమా కూడా బాగానే ఆడింది. ఆయన జీవిత చరిత్ర గురించి తెలుసుకునేందుకు కొందరు సినిమాను చూడగా.. బాలకృష్ణ తండ్రి పాత్రలో ఎలా కనిపించారో తెలుసుకునేందుకు మరికొందరు సినిమాను చూశారు. సినిమా ఎలా ఉందనే విషయం పక్కన పెడితే.. యూఎస్ లోనూ ఈ సినిమా భారీ కలెక్షన్లనే సాధించింది. 928 వేల డాలర్ల గ్రాస్ కలెక్షన్లు సాధించింది.



# ధమాకాతో మళ్లీ నిలదొక్కుకున్న రవితేజ

మాస్ మహారాజాగా పేరు తెచ్చుకున్న హీరో రవితేజ ధమాకా సినిమా ద్వారా మంచి విజయాన్ని అందుకున్నాడు. ఈ సినిమా ద్వారానే ఆయన మళ్లీ ఫామ్ లోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఎందుకంటే అంతకు ముందు నటించిన క్రాక్ ఖిలాడీ రామారావు ఆన్ డ్యూటీలు డిజాస్టర్లుగా నిలిచాయి. కానీ అతి తక్కువ సమయంలోనే వరుస విజయాలతో దూసుకెళ్తూ.. తన జోరు చూపించాడు. ధమాకా సినిమా దాదాపు 80 కోట్ల పైనే గ్రాస్ కలెక్షన్లు రాబట్టినట్లు తెలుస్తోంది. తేడాది హిట్టుగా నిలిచిన ధమాకా సినిమాతో ఇయర్ ఎండ్ చేయగా.. ఈ ఇయర్ ను వాల్తేరు వీరయ్యతో స్టార్ట్ చేశాడు. అయితే ధమాకా సినిమాకు సరైన రివ్యూలు రాకపోయినప్పటికీ.. బాక్సాఫీసు వద్ద మాత్రం భారీగానే కలెక్షన్లను వసూలు చేసింది. క్రిస్మస్ సమయంలో వచ్చి అందరినీ బాగానే ఆకట్టుకుంది. అయితే నూతన సంవత్సరం ప్రారంభంలోనే వాల్తేరు వీరయ్యతో రవితేజ మళ్లీ హిట్టు కొట్టాడు. సంక్రాంతికి విడుదల అయిన ఈ సినిమా కూడా బ్లాక్ బస్టర్ హిట్టుగా నిలిచింది. వాల్తేరు వీరయ్యలో చిరంజీవి హీరోగా నటించగా.. రవితేజ ప్రముఖ పాత్రలో కనిపించి మంచి మార్కులు కొట్టేశాడు. అయితే కేవలం 20 రోజుల వ్యవధిలోనే రెండు సినిమాలు విడుదల అవడం ఈ రెండు చిత్రాలు బాక్సాఫీసు వద్ద విజయం సాధించడంతో .. 20 రోజుల్లోనే రవితేజ ఫేట్ మారిపోయిందని ఆయన అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. పండగ సమయంలో వచ్చిన ధమాకా వాల్తేరు వీరయ్య సినిమాలు.. రవితేజ కు భారీ ప్రయోజనాలనే చేకూర్చాయి. అయితే తర్వాత రాబోతున్న రవితేజ చిత్రం రావణాసుర ఏ రేంజ్ లో ఆకట్టుకోనుందో తెలియాలంటే ఇంకా కొంత కాలం ఆగాల్సిందే. యూనిక్ థ్రిల్లర్ జోనర్ లో రావణాసుర సినిమా తెరకెక్కుతోంది. ఈ చిత్రాన్ని సుధీర్ వర్మ డైరెక్ట్ చేస్తున్నారు. రావణాసుర మూవీలో అనూ ఎమ్మాన్యూయేల్ పూజితా పొన్నాడ దక్షా నగార్కర్ ఫరియా అబ్దుల్లా(జాతిరత్నాలు – చిట్టి) మేఘా ఆకాశ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




## 26న విడుదల కానున్న

# హరిహర వీరమల్లు టీజర్

పవన్ కళ్యాణ్ కెరీర్లో భారీ బ్జడెట్ సినిమాగా తెరకెక్కుతున్న సినిమా హరిహర వీరమల్లు. భారీ అంచనాలతో రాబోతున్న ఈ సినిమా నుంచి త్వరలో బిగ్ అప్ డేట్ రానున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఈ సినిమా చిత్ర బృందం నుంచి విడుదలైన పోస్టర్స్ సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. అయితే, ఈ సినిమా టీజర్ కు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. జనవరి 26న టీజర్ విడుదల చేస్తామంటూ ప్రొడ్యూసర్ ఏఎమ్ రత్నం మాట్లాడిన వీడియో వైరల్ గా మారింది. దీనిపై డైరెక్టర్ క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. హరిహర వీరమల్లు సినిమా ఎప్పుడో పూర్తి కావాల్పి ఉండగా.. పవన్ రాజకీయాల్లో బిజీ అవటంవల్ల ఆలస్యం అవుతోంది. ఈ సినిమాను సమ్మర్ లో విడుదల చేసే ఆలోచనలో మూవీ టీం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. హరిహర వీరమల్లుకు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నాడు. పవన్ సరసన నిధి అగర్వాల్ నటిస్తోంది. ఎంఎం కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నాడు.





PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com